

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

దృష్టిలోపం గల దివ్యాంగులకు బాసటగా మంత్రి లోకేష్

- ఎంపీసీ, బైపీసీ కోర్సులు చదవడానికి అనుమతి
- మంత్రి చొరవతో జీఓ విడుదల

4

## ఎన్డీయేపై విమర్శలను బలంగా తిప్పికొట్టండి

- సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం పిలుపు
- సుగాలి ప్రీతి కేసుపై చంద్రబాబు సంచలన నిర్ణయం
- నిగ్గు తేల్చాలంటూ సీబీఐకి లేఖ రాయాలని ఆదేశం
- తగినంత యూరియా ఉన్నా.. విమర్శలు తప్పట్లేదు
- కుప్పం కాల్వకు కృష్ణమ్మ జలాలపైనా ఇదే పరిస్థితి
- అసత్య ప్రచారాలు జనంలోకి వెళ్లకుండా తగు చర్యలు
- తప్పుడు ప్రచారాలపై వేగంగా స్పందించాలి
- కేబినెట్ భేటీ అనంతర చర్చలో సీఎం చంద్రబాబు

3

## విశాఖ, విజయవాడల్లో నేడు సీఎం పర్యటన

3

- విశాఖలో ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరు
- విజయవాడలో టీచర్స్ డేలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

## ప్రధాని మోదీతో నేడు మంత్రి లోకేష్ భేటీ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. ఇందుకోసం గురువారం రాత్రికే మంత్రి లోకేష్ ఢిల్లీ పయనమై వెళ్లారు. శుక్రవారం ప్రధానమంత్రితో సమావేశం తర్వాత మధ్యాహ్నం రాష్ట్రానికి తిరిగి వచ్చి, అమరావతిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

# ఏపీ.. ఆరోగ్య'మస్తు!





- ఉచిత వైద్యంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
- యూనివర్సల్ హెల్త్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం
- 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా వర్తింపు
- కొత్తగా 10 వైద్య కళాశాలలకు గ్రీన్ సిగ్నల్
- ఎస్ఐపీబీ ప్రతిపాదన మేరకు పలు సంస్థలకు భూకేటాయింపులు
- మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌కు ఓకే
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- 40 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్న మంత్రిమండలి

2



## గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్‌వర్క్... ఆర్థికమూలాలను ఛేదించండి

- కఠినచర్యలతో ఉక్కుపాదం
- పొరుగు రాష్ట్రాల సమన్వయంతో సాగు, రవాణాకు అడ్డుకట్ట
- సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు
- గంజాయి వినియోగం దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు
- డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ
- అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు
- ఉండవల్లి నివాసంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

4

## పేద, మధ్యతరగతికి భరోసా

- జీఎస్టీ సంస్కరణలను టీడీపీ స్వాగతిస్తోంది
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

3



## పారదర్శకంగా యూరియా పంపిణీ



- గత ప్రభుత్వంలో కన్నా అధికంగానే సరఫరా
- వైసీపీ నేతల చౌకబారు విమర్శలు సిగ్గుచేటు
- బ్లాక్ మార్కెట్ పూర్తిగా అవాస్తవం
- ఈకేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

6

## స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఏయూకు 4వ స్థానం

- అభినందించిన మంత్రి నారా లోకేష్

3

## ఇసుక, యూరియాపై బహిరంగ చర్చకు సిద్ధమా?


- కొరత ఉందని జగన్‌రెడ్డి నిరూపించగలరా?
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్

7

## మైనింగ్ లీజుల్లో 15 శాతం వడ్డెర్లకు

- 1994లోనే క్వారీల్లో 10 శాతం కేటాయించాం
- జగన్‌రెడ్డి వచ్చాక వడ్డెర్ల హక్కులు కాలరాశాడు
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేశాం
- వడ్డెర ప్రతినిధులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

6



## పుష్కలంగా యూరియా

- సీఎం చంద్రబాబు దూరదృష్టితో సమృద్ధిగా నిల్వలు
- కొరత లేకున్నా వైసీపీ దుష్ప్రచారం
- రైతుల్లో ఆందోళనకు సైకో బ్యాచ్ కుట్ర
- బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

8

## బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు పెద్దపీట

- 18 ఏఎంసీలకు ఛైర్మన్ల నియామకం

3

చైతన్యరథం

# ఏపీ.. ఆరోగ్య'మస్తు'!

- ఉచిత వైద్యంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
- యూనివర్సల్ హెల్త్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం
- 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా వర్తింపు
- కొత్తగా 10 వైద్య కళాశాలలకు గ్రీన్ సిగ్నల్
- ఎస్ఐపీబీ ప్రతిపాదన మేరకు పలు సంస్థలకు భూకేటాయింపులు
- మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌కు ఓకే
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- 40 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్న మంత్రిమండలి



అమరావతి (చైతన్య రథం): ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి రాష్ట్ర మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 29వ ఈ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రిమండలి నిర్ణణాలు, ఆమోదాలను రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. మంత్రిమండలి ఆమోదం మేరకు యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగంగా.. 2,493 నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనున్నారు. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్లు ఇన్స్యూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షలమంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు.

## కొత్తగా 10 వైద్య కళాశాలలకు ఆమోదం

మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీకి మంత్రివర్గం అనుమతినిచ్చిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965, ఏపీసీఆర్డీఏ యాక్ట్ 2014, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 2016లను సవరించడంతోపాటు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ జారీ ద్వారా యూఎల్బీ, యూడీఏ, ఏపీసీఆర్డీఏ రాజధాని ప్రాంతం వినా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు ఫీనలైజేషన్ చేస్తూ రెగ్యులరైజేషన్‌కు మంత్రిమండలి ఆమోదించినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఆగస్టు 28న నిర్వహించిన ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా మదర్ డెయిరీ ఫ్రూట్ అండ్ వెజిటేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రూ.427 కోట్ల పెట్టుబడితో మదర్ డైరీ ఫ్రూట్ అండ్ వెజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేయనున్నారని, తద్వారా 180మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నట్టు పార్థసారథి చెప్పారు. అలాగే, రూ.786 కోట్ల పెట్టుబడితో ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తున్నారని, దీని ద్వారా ప్రత్యక్షంగా 1000 మందికి, పరోక్షంగా 1500 మందికి ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. రాజధాని నగరం అమరావతిలో భూమిని కేటాయించిన విద్యా మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థలకు రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన స్టాంప్ డ్యూటీ చెల్లింపునుండి మినహాయింపునిచ్చే ప్రతిపాదనను ఆమోదించింది. ఈ నిర్ణయం వల్ల పేరున్న విద్యా, వైద్య సంస్థలు అమరావతి ప్రాంతంలో ఏర్పాటుకు ముందుకొచ్చే అవకాశం ఉందని మంత్రి పార్థసారథి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాజెక్టుల ప్రారంభాన్ని వేగవంతం చేయడానికి, అవసరమైన భూముల కేటాయింపును సక్రమంగా ఆమోదించడానికి మరియు సంబంధిత విధానాల ప్రకారం విద్యుత్, రోడ్డు, పారిశ్రామిక నీరు మొదలైన కొన్ని ఇన్‌పుట్‌ల నిబంధనలకు సౌకర్యాలను కల్పించడానికి ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా చూసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పేస్ సిటీ, వాటికి సంబంధించిన తదుపరి నాలుగు ప్రధాన తయారీ ప్రతిపాదనలకు భూముల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఎర్త్ స్టోరబుల్ ఇంజన్ టెస్టు ఫెసిలిటీ, క్రయోజనిక్ ఇంజన్ టెస్టు ఫెసిలిటీ, క్రయోజనిక్ ఇంజన్ టెస్టు ఫెసిలిటీ-2 సదుపాయాలను ఈ స్పేస్ సిటీలో కల్పించనున్నారు.

అలాగే, ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అధాని విల్మర్ లిమిటెడ్, ధైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సై బయో ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్, పట్టాడి ఆగ్రోఫుడ్స్‌లకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహం అందజేయడంపై చర్చించి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ప్రాజెక్టుల ప్రారంభాన్ని వేగవంతం చేయడానికి అపోలో టైర్స్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.1110 కోట్లుతో ఏర్పాటు చేసే కంపెనీ ద్వారా 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసే ఈ కంపెనీ నిర్మాణ పనులు 2027 డిశంబరు నాటికి పూర్తి కానున్నాయని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గ్రౌండింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా వరాహ ఆక్వా ఫామ్స్, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియా, జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల ద్వారా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేట్ మెగా ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు ఇఫ్కో కిసాన్ సెజ్ లిమిటెడ్‌కు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. హెచ్ఎఫ్‌సీఎల్ లిమిటెడ్ పెట్టుబడుల ప్రతిపాదనకూ కేబినెట్ ఓకే చెప్పింది. అనంతపురం జిల్లా మడకసిరలో రూ.1197 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టుతో 870మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని మంత్రి కొలుసు వివరించారు.

మంత్రాలయంలో శ్రీ వెంకటేశ్వర లాడ్జ ప్రైవేట్ లిమిటెడ్, అమరావతిలో మంజీర హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఎన్‌కాం వైజాగ్ హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆతిధ్య వసతుల అభివృద్ధికై ప్రోత్సాహకాలు అందించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా ప్రత్యక్షంగా 775మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని మంత్రి వివరించారు. సత్యసాయి, నంద్యాల, కడప, అనంతపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో సంప్రదాయేతర ఇంధన వనరుల ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. 2024 ఆగస్టు మరియు సెప్టెంబర్‌లో వరదల కారణంగా సంభవించిన నష్టాలకు గన్నవరం, నూజివీడు, జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, విజయవాడ సెంట్రల్, పెనమలూరు, జగ్గంపేట, పిఠాపురం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, గోపాలపురం, తణుకు అసెంబ్లీ నియోజకవర్గాలలో రూ.5714.58 లక్షల రూపాయలతో 392 ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరద నష్ట మరమ్మతు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు గుర్రపుడెక్క, కలుపు తొలగింపు పనుల అప్పగింతనకు రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు ద్రవ్య పరిమితిని పెంచేందుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ చట్టంలోని పలు సవరణలు తెచ్చేందుకు కేబినెట్ ఓకె చెప్పింది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై కేబినెట్ చర్చించి.. నిర్ణణాలు తీసుకుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. కుప్పంలో దాదాపు రూ.586 కోట్ల పెట్టుబడితో హిందాల్ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 613మందికి ఉద్యోగావకాశాలను ఏపీ ప్రభుత్వం కల్పించనుంది. ఇది ఆపిల్ సహా ప్రపంచ సాంకేతిక ప్రముఖులకు అధిక నాణ్యత అల్యూమినియం ఉత్పత్తులను చేపట్టనుంది. ఇది ప్రపంచ ఎలక్ట్రానిక్స్ సరఫరా చైన్‌లో ఏపీ స్థానాన్ని పెంచుతుందన్న అంచనాలు ఉన్నాయి. అదనంగా, ఈ పెట్టుబడి కొత్త వ్యాపారాలను సృష్టించడం ద్వారా స్థానిక ఎంఎస్ఎంఈ యూనిట్లకు ప్రయోజనం చేకూరుస్తుంది. అవకాశాలు మరియు పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ అభివృద్ధి రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం వృద్ధిని వేగవంతం చేయడానికి, భవిష్యత్తులో దేశీయ మరియు విదేశీ పెట్టుబడులకు ఉత్ప్రేరకంగా పనిచేయడానికి ఉపకరిస్తుంది. అధునాతన తయారీ కేంద్రంగా ఏపీ పాత్రను బలోపేతం చేయనుందని మంత్రి పార్థసారథి వివరించారు. వాహన పన్ను చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాగునీటి సరఫరా పథకాల ఆపరేషన్, మెయింటెనెన్స్ (గ్రామీణ) విధానం ఆమోదం, నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఓకే చెప్పింది. ఈ విధానం వలన రాష్ట్రవాప్తంగా నీటి వనరుల స్థిరమైన నిర్వహణ, బాధ్యతాయుత వినియోగం, కమ్యూనిటీ-మేనేజ్డ్ వాటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ప్రోత్సాహం లభిస్తుంది. అన్ని గ్రామీణ కమ్యూనిటీలకు సురక్షితమైన తాగునీటిని న్యాయమైన, స్థిరమైన అందుబాటును కల్పిస్తుందని మంత్రి పార్థసారథి వివరించారు. "కృష్ణా నది యొక్క వివిధ రీచ్‌ల వద్ద ప్రకాశం బ్యారేజీ ముందు తీరంనుండి ఇసుకను డీసిల్టింగ్ చేయడం" అనే పనుల నామకరణాన్ని "కృష్ణా నది యొక్క వివిధ రీచ్‌ల వద్ద ప్రకాశం బ్యారేజీ ముందు తీరాన్ని డీసిల్టింగ్ చేయడం" పేరిట సవరణకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే, "మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూల్స్ 2025" ఆమోదం, రాజధాని ప్రాంతంలో రత్నాలు మరియు ఆభరణాల పార్క్ ఏర్పాటు చేసేందుకై గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరులో 78.01 ఎకరాల విస్తీర్ణంలో "మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్" ప్రారంభించి అమలు చేయడానికి ఏపీసీఆర్డీఏ కమిషనర్‌కు అధికారం బదలాయింపునకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.


దేశ పౌరులకు ప్రయోజనం చేకూర్చేలా జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రిమండలి అభినందలు తెలిపింది. జీఎస్టీ స్లాబ్‌లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతించింది. విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలిపింది. నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్యరంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని కేబినెట్ అభిప్రాయపడింది. కేంద్ర నిర్ణయం పేదలకు వరం, అభివృద్ధి కారకం. సమాజంలోని వేర్వేరు వర్గాలకు ప్రత్యేకించి రైతులనుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుంది. పౌరులకు ఉపకరించేలా తీసుకున్న ఈ నెక్ట్స్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు పన్నుల వ్యవస్థను వ్యూహాత్మకంగా మార్చడంతోపాటు ప్రతీ భారతీయుడి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయనే అభిప్రాయాన్ని మంత్రిమండలి వ్యక్తం చేసిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

చైతన్యరథం

# ఎన్డీయేపై విమర్శలను బలంగా తిప్పికొట్టండి

- సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం పిలుపు
- సుగాలి ప్రీతి కేసుపై చంద్రబాబు సంచలన నిర్ణయం
- కేసు నిగ్గు తేల్చాలంటూ సీబీఐకి లేఖ రాయాలని ఆదేశం
- తగినంత యూరియా ఉన్నా.. విమర్శలు తప్పట్లేదు
- కుప్పం కాల్వకు కృష్ణమ్మ జలాలపైనా ఇదే పరిస్థితి
- అసత్య ప్రచారాలు జనంలోకి వెళ్లకుండా తగు చర్యలు
- తప్పుడు ప్రచారాలపై కూటమి ప్రతినిధులు వేగంగా స్పందించాలి
- కేబినెట్ భేటీ అనంతర చర్చలో సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఎలాంటి విమర్శలొచ్చినా.. బలంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గానికి సూచించారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని నిర్ణయించారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడంవల్లే నేతలు నింద పడాల్సి వస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అరుణ.. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో సుగాలి ప్రీతి కేసుపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. సుగాలి ప్రీతి కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరపాలని నిర్ణయిస్తూ.. ఈమేరకు ఆ సంస్థ డైరెక్టర్‌కు లేఖ రాయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ రోజే సీబీఐకి ఆ లేఖ రాయాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు



సూచించారు. 2017, ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతి చెందింది. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ఆమె మృతదేహం కనిపించింది. దీంతో సుగాలీ ప్రీతి ఆత్మహత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును సీబీఐకి అప్పగించారు. కానీ దర్యాప్తు మాత్రం ముందుకు సాగలేదు. దాంతో సుగాలి ప్రీతికి న్యాయం చేస్తామని కూటమి నేతలు గతంలో ఆమె కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రీతి కేసును మరోసారి సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

వివిధ అంశాలపై చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యూరియా విషయంలో ప్రభుత్వం వద్ద నిల్వలుండి కూడా రైతులకు అడ్జస్ట్ చేయలేక పోతున్నామని అన్నారు. ప్రస్తుతం యూరియాను అన్ని ప్రాంతాలకు పంపుతున్నారని పేర్కొన్నారు. మనవద్ద యూరియా ఉంది.. కానీ ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారంపై దృష్టి పెట్టి.. దానిని కంట్రోల్ చేయాలని సీఎం ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్‌కు బాధ్యత ఉండే విధంగా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. యూరియా పంపిణిపై వైసీపీ చేస్తోన్న దుష్ప్రచారంపై మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు సైతం స్పందించాలని స్పష్టం చేశారు. ఇది మనందరి బాధ్యతగా పరిగణించాలని ముఖ్యమంత్రి సూచించారు.

కుప్పంలోని కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా ఫేక్ గ్యాంగులు చేస్తున్న అసత్య ప్రచారంపై చర్చ సాగింది. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించి ప్రచారం చేస్తున్నారని, దీన్నే జనం నమ్మి మోసపోయే ప్రమాదముందన్నారు. జనం నమ్మే వరకు పరిస్థితి వెళ్లనివ్వకూడదంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. మనం జాగ్రత్తగా ఉంటే.. ఇటువంటి అసత్య ప్రచారాన్ని ముందుగానే గుర్తించి కంట్రోల్ చేయొచ్చని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

భవనాల క్రమబద్ధీకరణ విషయంలో ఇకముందు జాగ్రత్త వహించాలని సీఎం స్పష్టం చేశారు. ఇష్టం వచ్చినట్టు నిర్మాణాలు చేసి భవనాలు క్రమబద్ధీకరణ చేయమని అడిగితే ఎలా? అని సీఎం చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమం సెప్టెంబర్ 10న నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంపై మంత్రులతో కమిటీని పార్టీ హైకమాండ్ వేసిన సంగతి తెలిసిందే. మరోవైపు విలేజ్ మార్ట్‌లు రద్దు చేయాలంటూ ఈ-కేబినెట్ సమావేశానికి ముందు విద్యా, ఐటీ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.

### విశాఖ, విజయవాడల్లో
## నేడు సీఎం పర్యటన

**- విశాఖలో ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరు**
**- విజయవాడలో టీచర్స్ డేలో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

అమరావతి (చైతన్యరథం): వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం విశాఖ, విజయవాడల్లో పర్యటించనున్నారు. విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు విశాఖ బయల్దేరి వెళ్తారు. విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఏసీఐఎఎం ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ జస్టిస్‌లో భాగంగా ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఏడీఆర్)పై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. సమావేశంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి న్యాయ నిపుణులు పాల్గొంటారు. సమావేశం అనంతరం ఆయన అమరావతికి తిరిగి రానున్నారు. సాయంత్రం 6గంటలకు విజయవాడలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొననున్నారు. ఉత్తమ పని తీరు కనబర్చిన 175మంది టీచర్లకు అవార్డులు ప్రదానం చేస్తారు.

### స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో
## ఏయూకు 4వ స్థానం

**- అభినందించిన మంత్రి నారా లోకేష్**

అమరావతి(చైతన్యరథం): జాతీయస్థాయిలో కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ అందించే ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగ్‌లో స్టేట్‌పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం 4వ స్థానంలో నిలిచింది. గతేడాది ఈవిభాగంలో ఏయూ 7వ స్థానంలో నిలవగా..ఈ సంవత్సరం మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 4వ స్థానంలో నిలిచింది.దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో నెంబర్ వన్ స్థానాన్ని ఏయూ కైవసం చేసుకుంది. విశ్వవిద్యాలయాల విభాగంలో గతేడాది 25వ స్థానంలో నిలవగా.. ఈ సంవత్సరం 23వ స్థానానికి చేరుకుంది.

కేంద్రీయ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు ఓవరాల్ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం 41వ స్థానంలో నిలిచింది. గతేడాది సైతం ఏయూ 41వ స్థానాన్ని సంపాదించింది. అదేవిధంగా ఫార్మసీ కళాశాల 34వ స్థానం నుంచి 31వ స్థానానికి, ఇంజనీరింగ్ కళాశాల 90వ స్థానం నుంచి 88వ స్థానానికి చేరుకున్నాయి.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయకళాశాల 16వ స్థానాన్ని నిలుపుకుంది. స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం 4వ స్థానంలో నిలవడం పట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ర్యాంకు మెరుగుపర్చుకున్నందుకు యూనివర్సిటీకి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.. ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, సుదీర్ఘ లక్ష్య సాధన మరింతగా కృషి చేయాలని పేర్కొన్నారు.

### బడుగు, బలహీన వర్గాలకు,
## మహిళలకు పెద్దపీట

**- 18 ఏఎంసీలకు ఛైర్మన్ల నియామకం**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని 18 వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల్లో బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. 18 ఏఎంసీ ఛైర్మన్లలో బీసీలకు 8 పదవులు కేటాయించింది. ఓసీలకు 8, ఎస్సీలకు 2 ఇచ్చారు. మొత్తంగా మహిళలకు 10, పురుషులకు 8 ఛైర్మన్ పదవులు కేటాయించారు.

| నియోజకవర్గం | ఏఎంసీ | ఛైర్మన్ పేరు | పార్టీ |
|---|---|---|---|
| 1.టెక్కలి | కోటబొమ్మాళి | బడగిడి శేషగిరిరావు | టిడిపి |
| 2.ఎచ్చెర్ల | ఎచ్చెర్ల | నిడిగుంట్ల పద్మ | టిడిపి |
| 3.అనపర్తి | అనపర్తి | జూతుక సూర్యకుమారి | టిడిపి |
| 4.రాజోలు (ఎస్సీ) | రాజోలు | కేతా వెంకటలక్ష్మి | టిడిపి |
| 5.చింతలపూడి (ఎస్సీ) | చింతలపూడి | చీదర్ల దుర్గాపార్వతి | జనసేన |
| 6.తెనాలి | తెనాలి | తోట దుర్గాప్రసాద్ | జనసేన |
| 7.ఒంగోలు | ఒంగోలు | శివాపురం వెంకట్రావు | టిడిపి |
| 8.కోవూరు | కోవూరు | బెజవాడ వికాస్ కృష్ణారెడ్డి | టిడిపి |
| 9.రాజంపేట | రాజంపేట | గన్నేసుబ్బ నరసింహనాయుడు | టిడిపి |
| 10.పులివెందుల | పులివెందుల | జి.అమర్నాథ్ యాదవ్ | టిడిపి |
| 11.ప్రొద్దుటూరు | ప్రొద్దుటూరు | వద్ది సురేఖ | టిడిపి |
| 12.ఆలూరు | ఆలూరు | బిల్లెకల్ వెంకటేశ్వర్లు | టిడిపి |
| 13.ఉరవకొండ | ఉరవకొండ | నరిశెట్టి విజయ్‌భాస్కర్ | టిడిపి |
| 14.తాడిపత్రి | తాడిపత్రి | భూమా నాగ రజిని | టిడిపి |
| 15.శింగనమల(ఎస్సీ) | శింగనమల | దండు శ్రీనివాసులు | టిడిపి |
| 16.సత్యవేడు(ఎస్సీ) | బి.ఎన్. కండ్రిగ | ఎం.జ్యోతి సుధాకర్‌నాయుడు | టిడిపి |
| 17.పలమనేరు | పలమనేరు | అలకుప్పం రాజన్న | టిడిపి |
| 18.బద్వేల్ (ఎస్సీ) | బద్వేల్ | నరిశెట్టి సుప్రజ | బిజెపి |

## పేద, మధ్యతరగతికి భరోసా

- జీఎస్టీ సంస్కరణలను టీడీపీ స్వాగతిస్తోంది
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ హృదయపూర్వకంగా స్వాగతిస్తోందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. నిత్యావసర వస్తువులు,వైద్యం,విద్య,వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రేట్లను తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలు, రైతుల కొనుగోలు శక్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. 33 రకాల అత్యవసర ఔషధాలపై జీఎస్టీ రద్దు, ఇతర మందులపై పన్ను 5%కి తగ్గించడం వల్ల ఆరోగ్య ఖర్చులు తగ్గి,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు, సామాన్య కుటుంబాలకు పెద్ద ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై పన్ను లేకపోవడం నిజంగా హర్షణీయం. విద్యా సంబంధిత వస్తువులపై జీఎస్టీ తగ్గింపు విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక ఊరటనిచ్చి, విద్యను మరింత అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయ పరికరాలపై పన్ను తగ్గింపు రైతులకు ప్రత్యక్షమద్దతుగా నిలిచి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపడేలా చేస్తుంది. వ్యక్తిగత వస్తువులపై పన్ను తగ్గింపు వినియోగాన్ని పెంచి, చిన్న-మధ్య తరగతి వ్యాపారాలకు తోడ్పడుతుంది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ రద్దుతో కోట్ల కుటుంబాలకు బీమా రక్షణ చేరువ చేయనుంది. ఈ జీఎస్టీ సంస్కరణలు ప్రజల ఖర్చులను తగ్గించడం మాత్రమే కాకుండా, వినియోగాన్ని పెంచి దేశీయ మార్కెట్‌కి ఊతమిస్తాయి, పెట్టుబడుల వృద్ధికి దోహదపడతాయి, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత విస్తరిస్తుంది.టీడీపీ స్థాపన నుంచి పేద, మధ్యతరగతి, రైతులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ ప్రజలకు నిజమైన దీపావళి కానుకగా నిలుస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, జీఎస్టీ కౌన్సిల్‌కు టీడీపీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఒక ప్రకటనలో పల్లా పేర్కొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా నెట్‌వర్క్‌...

# ఆర్థికమూలాలు ఛేదించండి

- కఠినచర్యలతో ఉక్కుపాదం
- పొరుగు రాష్ట్రాల సమన్వయంతో సాగు, రవాణాకు అడ్డుకట్ట
- సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు
- గంజాయి వినియోగం దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు
- డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ
- అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు
- ఉండవల్లి నివాసంలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం




ఉండవల్లి (చైతన్యరథం): గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా నెట్‌వర్క్ ఆర్థికమూలాలు ఛేదించి వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను మంత్రి వర్గ ఉపసంఘం ఆదేశించింది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం గురువారం ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసంలో హెూంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమావేశమయింది. ఈ భేటీకి ఈగల్ టీం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు హాజ రయ్యారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో గంజాయి సాగు విస్తీర్ణం తగ్గుదలపై మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు ఆరా తీశారు. సరిహద్దు రాష్ట్రాల్లో గంజాయి సాగు నియంత్రణకు ఆయా రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని గంజాయి సాగు, రవాణాను అరికట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. కొండ ప్రాంతాల్లో గంజాయి సాగు నియంత్రణకు శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ సాయంతో తీసిన ఛాయా చిత్రాలు, వీడియోలను ఏఐ ద్వారా విశ్లేషించాలని ఉపసంఘం సభ్యులు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అన్ని విద్యాసంస్థల్లో నెలలో ఒక శనివారం ఈగల్ క్లబ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా నెట్ వర్క్ ఆర్థిక మూలాలను ఛేదించి.. అక్ర మార్కులపై ఉక్కుపాదం మోపాలని,కేసుల విషయంలో త్వరితగతిన ఛార్జిషీట్లు వేసి వారికి శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగ ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి.. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విలువైన సమాచారాన్ని రాబట్టాలని సూచించారు.

**సమాచార విశ్లేషణకు డ్యాష్ బోర్డు**

గంజాయి సాగు కోసం అమాయక గిరిజనులను పావులుగా వినియోగిస్తున్నారని, దీనివల్ల జరిగే అనర్థాలపై ఐటీడీఏలు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. గంజాయి, మాదక ద్రవ్యాలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా విభాగం సమాచారం, శాటిలైట్, డ్రోన్ చిత్రాల విశ్లేషణకు ఆర్టీజీఎస్ ద్వారా డ్యాష్ బోర్డ్ రూపొందించాలని ఉపసంఘం సభ్యులు ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఇతర రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలి. గంజాయి, మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలైన వారిని అందులో నుంచి బయట పడేసేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి మెరుగైన రీతిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో హెూంమంత్రి వంగలపూడి అనితతో పాటు మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు చారిత్రాత్మకం

- సరళమైన, వృద్ధి ఆధారిత పన్ను విధానం దిశగా నిర్ణయాత్మక అడుగు
- ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): జీఎస్టీలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు చారిత్రాత్మకమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. జీఎస్టీ స్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో ఊరటగా అభివర్ణించారు. ఇది సరళమైన, వృద్ధి ఆధారిత పన్ను విధానం వైపు నిర్ణయాత్మక అడుగు అన్నారు. దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయే సంస్కరణలు తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేశారు. మ్యాప్‌లు, చార్టులు,పెన్సిళ్లు, షార్పనర్‌లు, వ్యాయామ పుస్తకాలపై జీఎస్టీ తగ్గింపుల ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానన్నారు.విద్యపై కుటుంబాల భారాన్ని తగ్గించడంలో, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి ఎంతగానో దోహదపడతాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## దృష్టిలోపం గల దివ్యాంగులకు బాసటగా మంత్రి లోకేష్

- ఎంపీసీ, బైపీసీ కోర్సులు చదవడానికి అనుమతి
- మంత్రి చొరవతో జీఓ విడుదల

అమరావతి(చైతన్యరథం): దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో వారికిమిగిలిన విద్యార్థుల తో సమానంగా అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ చూపారు. దృష్టిలోపం గల దివ్యాంగ విద్యార్థు లకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపిసి కోర్సులు చదవడానికి అవకాశం కల్పించాలని నిర్ణయిం చారు. ఈ మేరకు కళాశాల విద్యాశాఖ జీఓ 278జారీ చేసింది. తమకు సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాలని దృష్టిలోపం గల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఇటీవల విన్న వించారు.

దివ్యాంగుల మనోభావాలను తెలుసుకున్న లోకేష్‌వారి విన్నపాన్ని పరిశీలించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు ఆ విద్యార్థులు హాజరు కావడం కష్ట మని అధి కారులు తెలిపారు. అందుకు ప్రత్యామ్నాయంగా వారికి లఘురూప ప్రశ్నలు ఇచ్చి ఎసెస్‌మెంట్ చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. ఈమేరకు విధివిధానాలతో జీఓ విడుదలైంది. తమ మనోభావాలను గౌరవించి సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పిం చిన మంత్రి లోకేష్‌కు దృష్టి లోపం గల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఐఐటిల్లో ప్రవేశానికి దివ్యాంగ విద్యార్థులకు సమస్య తలెత్తినపుడు మంత్రి లోకేష్ చొరవ చూపి ప్రత్యేక జీఓ విడుదల చేయించిన విషయం తెలిసిందే.

## పదవులకే వన్నె తెచ్చిన నేత అయ్యన్న

**- మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలి పారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజా సంక్షేమం కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు. చేపట్టిన పదవుల కు వన్నెతెచ్చారన్నారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న సొంతంగా పేర్కొ న్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.

## రవి ప్రకాష్ పేరే ఒక బ్రాండ్

**- మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): మెరుగైన సమాజం కోసం తెలుగు టెలివిజన్ రంగంలో ఉదయించిన రవిప్రకాష్ చరిత్ర సృష్టిం చారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. గురువారం రవి ప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి లోకేష్ శు భాకాంక్షలు తెలియజేశారు. న్యూస్ అంటే ఇలా ఉండాలి అనే ఓ బెంచ్ మార్క్‌ను టీవీ రంగంలో సెట్‌చేశారని కొనియాడారు. తనపేరునే ఒక బ్రాండ్‌గా మలుచుకున్న రవిప్రకాష్ ఆర్‌టీవీ చైర్మన్‌గా సరికొత్త ప్రయాణం ప్రారంభించారన్నారు.


## అన్నింటిలో ఎన్టీఆరే నాకు స్ఫూర్తి

**- నిమ్మకూరులో నందమూరి బాలకృష్ణ**
**- తల్లితండ్రుల విగ్రహాలకు నివాళులు**



నిమ్మకూరు (చైతన్యరథం): తన తండ్రి ఎన్టీఆరే చిన్నప్పటినుండి తనకుస్ఫూర్తి అని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వగ్రామం కృష్ణా జిల్లా నిమ్మకూరులో గురువారం బాలకృష్ణ పర్యటించారు. సినీ ప్రస్థానంలో హీరోగా 50 ఏళ్లు పూర్తిచేసుకుని, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న అనంతరం తొలిసారిగా నిమ్మకూరు వచ్చిన బాలకృష్ణ కు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఆడపడుచులు మంగళ హారతులు ఇచ్చారు.తొలుత తన తల్లితండ్రులు ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి బాలకృష్ణ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సంతోషాన్ని గ్రామస్థులతో పంచుకోవాలని నిమ్మకూరుకు వచ్చానన్నారు. ఎక్కడ ఉన్నా తెలుగు వారంతా ఒక్కటే అన్నది తన తండ్రి ఎన్టీఆర్ భావన అని.. తన ఆలోచన కూడా అదేనని స్పష్టం చేశారు. పద్మభూషణ్ పురస్కారం పొందడం, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నా వరుస సినీ విజయాలను.. ప్రజల విజయాలుగా భావిస్తున్నా. ఈ విజయాలను నా తల్లిదండ్రు లకు అంకితం చేస్తున్నా. తండ్రైనా, గురువైనా, దేవుడైనా నాకు అన్నీ ఎన్టీఆరే. పాత్రలకు ప్రాణం పోస్తూ నటించిన ఎన్టీఆర్ దరిదాపులకు చేరాలన్నదే నా తపన. ఎన్టీఆర్ ఉన్నత స్థితికి రావడానికి... నా తల్లి బసవతారకం చేసిన త్యాగాలు, అందించిన సహకారం మరువ లేనిది. అమ్మ పేరుమీద ఏర్పాటుచేసిన బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అంతర్జాతీయ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

పదవులు నాకు ముఖ్యం కాదు.. హిందూపురం ఎమ్మెల్యేగా, రాయలసీమను నా అడ్డాగా భావిస్తానని నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. దృఢ సంకల్పం ఉంటే భగీరథులు కావచ్చని... రాయలసీమకు నీటిని ఇచ్చి సీఎం చంద్రబాబు నిరూపించారు. హిందూపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉంది. నాడు ఎన్టీఆర్, నేడు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నేడు భౌగోళికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వరదలతో తెలంగాణ రాష్ట్రంలో చాలామంది నష్టపోయారు. అన్నదాతలు విలవిలలాడు తున్నారు. తెలుగువారికి ఎక్కడ ఇబ్బందివచ్చినా పరస్పరం సహ కరించుకుంటూ అండగా ఉండాలి. అపజయాల్లో ప్రాంతాలకు అతీతంగా తోడుగా ఉన్న అభిమానులకు ధన్యవాదాలు. సోషల్ మీడియా వల్ల ప్రపంచం కుదించుకుపోయింది. సోషల్ మీడియాను మంచికి వాడండి... వినాశనానికి వద్దు. మంచి ఉద్దేశంతో అఖండ- 2 చిత్రం తీశాం. కులాలకు ఆపాదించకుండా హైందవ ధర్మానికి ప్రతిరూపంగా తెరకెక్కించామని బాలకృష్ణ పేర్కొన్నారు.



# "ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ"

## కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాల కోసం జరుగు పరీక్షలకు ఉచిత శిక్షణ

గత 6 సం.లలో కేంద్ర ప్రభుత్వ శాఖలలో గానీ, ప్రభుత్వ రంగ సంస్థలలో గానీ ఉద్యోగాల కోసం జరిగే పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ నుంచి చాలా తక్కువగా ఉత్తీర్ణులైనారని వివిధ గణాంకాలు తెలుపుతున్నాయి. దీనికి కారణం, ప్రధానంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలు ఎదుర్కోవడానికి కావలసిన శిక్షణ లేకపోవడమే. 2019-2024 మధ్యలో యువతకు నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వవలసిన గతప్రభుత్వం ఆ పథకం కోసం ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదు. అందువల్ల లక్షలాదిమంది యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. నేను MLC ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు ఈ విషయంపై యువత ఎక్కువగా నష్టపోయిన విషయం తెలుసుకున్నాను. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే ప్రయత్నానికి బలం చేకూర్చేవిధంగా ఉచిత నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి, నా వంతుగా సమాజంలోని యువతకు మేలు చేయాలనే స్థిరమైన నిర్ణయానికి వచ్చాను.

ఇందుకోసం అవగాహనా సదస్సులు ఏర్పాటుచేసి, అర్హులైన యువతకు ఉచితశిక్షణ ఇవ్వాలని సంకల్పించాను.
ఇందులో 10వ తరగతి మరియు ఇంటర్ చదివిన వారిని ఒక గ్రూపుగా, డిగ్రీ ఆపైన చదివినవారిని వేరొక గ్రూపుగా,
రెండు గ్రూపులుగా చేసి శిక్షణ ఇప్పించదలిచాను.

**నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవగాహనా సదస్సులకు హాజరై ప్రవేశ పరీక్షకు సంబంధించిన మరియు ఉచితశిక్షణకు సంబంధించిన విధి విధానాలను తెలుసుకొనగలరు.**

**మొదటి అవగాహనా సదస్సు:**
**7-9-2025 (ఆదివారం)**

**రెండవ అవగాహనా సదస్సు:**
**21-9-2025 (ఆదివారం)**

**వేదిక : NGO Home, Opp. Medical College, Guntur :: 10.00 am - 1.00 pm**

**శిక్షణ ప్రారంభం 2-10-2025 (విజయదశమి రోజున)**

**శిక్షణా స్థలము:**
**గుంటూరు, లక్ష్మీపురం మెయిన్ రోడ్, HDFC బ్యాంక్ ప్రక్కనున్న నా కార్యాలయం నందు**

**సమయం:**
**ఉ.10 గం.ల నుండి 1.00 గం.ల వరకు & మ. 3.00 గం.ల నుండి సా. 6.00 గం.ల వరకు**

ప్రవేశ పరీక్షకు హాజరు కాగోరు అభ్యర్థులు 08-09-2025 ఉదయం గం. 10.00 నుండి ప్రక్కనున్న QR Code ను Scan చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు 28-9-2025 న online లో ప్రవేశ పరీక్ష జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన వారికి 30-9-2025 న పరిచయ కార్యక్రమం జరుగుతుంది.

**ఈ శిక్షణకు ఎటువంటి ఫీజులు లేవు. పూర్తిగా ఉచితం.**

ఈ శిక్షణా తరగతులు సుమారు ఆరు నెలలు. అవసరమైన పరిస్థితులలో Intensive Training కూడా ఇవ్వబడును.

మీ సందేహాల నివృత్తికై
ఈ క్రింది వారిని సంప్రదించండి:

**91333 54835**
**70362 11155**
**95531 72222**



ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, MLC
Krishna & Guntur Graduates Constituency
Ex.Minister for Technical Education, A.P.

పర్చూరి అశోక్ బాబు
Ex. MLC

ఏ.ఎస్.రామకృష్ణ
Ex. MLC

**కేంద్ర ప్రభుత్వ శాఖలలో మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో మన తెలుగువారికి అవకాశం కల్పించేవిధంగా ఏర్పాటు చేస్తున్న ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని మనవి.**

# పారదర్శకంగా యూరియా పంపిణీ



- గత ప్రభుత్వంలో కన్నా అధికంగానే సరఫరా
- వైసీపీ నేతల చౌకబారు విమర్శలు సిగ్గుచేటు
- బ్లాక్ మార్కెట్ అన్నది పూర్తిగా అవాస్తవం
- ఈకేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరా లను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరాను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమా లకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని పాటిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని, వైసీపీ నేతల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరాలో గత వైసీపీ ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధి కంగా మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తం లో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబా టులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్‌ఫెడ్, ప్రైవేట్ పంపిణీ నిష్పతిని 50 : 50 నుంచి 70:30 పెంచామని, మార్క్‌ఫెడ్ ద్వారా (ఆర్ఎస్‌కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుంచి 2023 - 24 వరకు గత వైసీపీ మూడేళ్ల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా కూటమి ప్రభుత్వం లో ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని వివరించారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూ డదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.


**అందుబాటు ధరలోనే..**

విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పకుండా తనిఖీలు చేయడం ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్‌లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. వైసీపీ చౌకబారు విమర్శలు సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాం గం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని తెలిపారు. నల్లబర్లీ పొగాకు, కోకో, తోతాపురి మామిడి, ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వ మే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్‌రెడ్డి గుర్తించాలని తెలిపారు.

**ఈకేవైసీ పూర్తయిన వారికి అన్నదాత సుఖీభవ**

అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు అందచేసేందుకు తొలి విడతగా ఇప్పటికే 7 వేలు రైతులకు జమ చేశామని తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఈ పథకం లబ్ధి పొందని రైతుల కోసం ఆగస్టు 3 నుంచి 20 వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని గ్రీవెన్స్ మోడ్యూల్ అందుబాటులో ఉంచడం జరిగిందని, సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల ఫిర్యాదులు పోర్టల్‌లో పొందుపరిచారని తెలిపారు. ఈ ఫిర్యాదులను అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం అర్హతా ప్రామాణికాలతో రాష్ట్రస్థాయిలో ధ్రువీకరణ చేయగా 36,722 మంది అర్హులుగా గుర్తించామని తెలిపారు. అర్హులై ఉండి ఈకేవైసీ లేక రైతుల బ్యాంకు అకౌంట్‌కు ఎన్‌పీసీఐ యాక్టివేషన్ లేని కారణంగా కొంతమంది రైతులకు ఈ పథకం లబ్ధి అందలేదని, అలాంటి రైతులలో ప్రస్తుతం ఈకేవైసీ చేయించుకున్న వారికి, ఎన్‌పీసీఐ యాక్టివేషన్ చేయించుకున్న వారికి, ఫిర్యాదుల ధృవీకరణలో అర్హత పొందిన రైతులతో కలిపి మొత్తం 47,161 మందికి సెప్టెంబర్ 4న మొదటి విడత మొత్తం 23.58 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## ఉమేష్‌చంద్ర జీవితం ఆదర్శప్రాయం



- తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరు
- పోలీసులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- తెనాలిలో ఘనంగా 26వ వర్ధంతి కార్యక్రమం

తెనాలి(చైతన్యరథం): ప్రజల కోసం ప్రాణాలు ధారపోసిన ఉమేష్‌చంద్రను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నిజాయితీ, ధైర్యం, ప్రజాసేవ ఆయన మనకు అందించిన వారసత్వం అని కొనియాడారు. దివంగత ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్‌చంద్ర 26వ వర్ధంతి కార్యక్రమం గురువారం తెనాలి చెంచుపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మనోహర్ మాట్లాడుతూ ప్రజాసేవే పరమ ధర్మమని చదలవాడ జీవితం చాటి చెప్పిందని, ఆయన చరిత్ర నేటి పోలీసు అధికారులకు, యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ధైర్యానికి పర్యాయపదంగా అరాచక శక్తులను అణిచివేశారన్నారు. ఫ్యాక్షన్ గడప కడపలో ప్రజల మనిషిగా గుర్తింపు పొందగలిగారన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేం ద్రప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ఆయుధం లేకుండా సాయిధ నక్సలైట్లకు ఎదురు వెళ్లటం ఉమేష్‌చంద్ర ధైర్యసాహసాలకు ప్రతీ క..తుదిశ్వాస వరకు తన పోరాటం ఆపలేదు.. ఉమేష్‌చంద్ర మర ణం రాష్ట్రాన్ని కదిలించింది.. ఘటన జరిగిన సంజీవరెడ్డి నగర్ సెంటర్‌తో పాటు తెనాలిలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపా రు. ఉమేష్‌చంద్ర సతీమణి, పశ్చిమగోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిజాయితీపరుడైన ఒక పోలీసు అధికారిని ప్రజలు ఎప్పటికీ గుర్తించుకుంటారనటానికి ఈ వర్ధంతి కార్యక్రమ మే నిదర్శనమన్నారు. స్వచ్ఛందంగా నివాళులర్పించేందుకు తరలి వచ్చిన ప్రజలకు చదలవాడ కుటుంబీకురాలిగా కృతజ్ఞతలు తెలిపా రు. తెనాలి సబ్‌కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఉమేష్‌చంద్ర గురించి తెలుసుకుని ప్రేరణ పొందినట్లు తెలిపారు. తెనాలి డీఎస్పీ జనార్ధన్ మాట్లాడుతూ పోలీసు అంటే ఎలా ఉండాలన్న దానికి ఉమేష్‌చంద్ర నిదర్శనం.. ప్రతి ఒక్క పోలీ సు అధికారి ఆయన బాటలో పయనిస్తే ప్రజల మెప్పు పొంద గలుగుతారని పేర్కొన్నారు. ప్రత్యేకించి ఉమేష్‌చంద్ర ఎస్పీగా ఉన్న కాలంలో ఆయన దగ్గర పనిచేసిన అధికారులు చెప్పిన మాటలు ఆహూతులను ఆలోచింపచేశాయి. తొలుత ఉమేష్‌చంద్ర విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చిన్నారులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంత రం కలెక్టర్ నాగరాణి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పుర ప్రముఖులు, పోలీసు సిబ్బంది ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూల మాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో చదలవాడ కుటుంబీకులు భుజంగరావు, క్రాంతి, ఉమామహేశ్వరరావు, సాంకేతిక విద్యా శాఖ అధికారులు, కోస్తా జిల్లాల ప్రజలు పాల్గొన్నారు.

## వడ్డెర్లకు మైనింగ్ లీజుల్లో 15 శాతం

- ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- 1994లోనే క్వారీల్లో 10 శాతం కేటాయించాం
- జగన్‌రెడ్డి వచ్చాక వడ్డెర్ల హక్కులు కాలరాశాడు
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేశాం
- వడ్డెర ప్రతినిధులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): బీసీలకు కూటమి ప్రభుత్వం ఎప్పు డూ అండగా నిలుస్తుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సచివాలయంలోని మూడో బ్లాకు సమావేశ మందిరంలో వడ్డెర సొసైటీ ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటుగా, సీనరేజిలో 50 శాతం సబ్సిడీ కల్పిస్తు న్నామని తెలిపారు. వడ్డెర సామాజికవర్గాన్ని ఆర్థికంగా పురోభివృద్ధి లో నడిపించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ మెటల్, బ్లాక్ మెటల్, గ్రావెల్ సహా ఐదు రకాల మినరల్స్ క్వారీల్లో వడ్డెరలకు ఈ ప్రయోజనాలు దక్కించుకోవచ్చని సూచిం చారు. రాష్ట్రంలో సుమారు 300కి పైగా సొసైటీలు ఉన్నాయని, వారిలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వ్యక్తిగతం గా కూడా వడ్డెరలకు సబ్సిడీ అందించాలని ప్రతిపాదించగా, ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చా రు. మైనింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వడ్డెర సామాజికవర్గ జీవన ఆదాయాన్ని పెంచడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1994లో వడ్డెర్లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించామ ని, మూడు దశాబ్దాలు కొనసాగిన తర్వాత జగన్‌రెడ్డి వచ్చాక దాన్ని రద్దు చేశారన్నారు.

యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేర కు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. వడ్డెర్లకు మైనింగ్ రంగంలో సబ్సిడీలు, రిజర్వేషన్లతో పాటుగా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకుని వ్యాపార రంగంలోనూ రానిచ్చేలా ఎంఎస్ఎంఈ పథకం ద్వారా లబ్ది చేకూరుస్తామన్నారు. అవసరమైన మేరకు యువతకు శిక్షణ అందించడంతో పాటుగా, పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రోత్సాహం అందిస్తామన్నారు. పరిశ్రమల్లో వినియోగించే పనిముట్లను బీసీ సంక్షేమ శాఖ, కార్పొ రేషన్ల ద్వారా, ఆదరణ పథకం ద్వారా అందించే ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. ఇప్పటికే బీసీ వర్గాల్లోని చేనేత, మత్స్యకార, నాయీ బ్రాహ్మణ వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేశాం. ఇప్పుడు వడ్డెరలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. క్వారీ దరఖాస్తుదారులకు కూడా అవసరమైన అవగాహన కార్యక్రమాలను మూడు నెలల పాటు నిర్వహించబోతున్నామని హామీ ఇచ్చారు.

**సొసైటీల ఆధ్వర్యంలో లీజుల కేటాయింపు**

మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్, సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మైనింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వడ్డెర్ల జీవితాల్లో వెలుగులు నింపడం లక్ష్యంగా రిజర్వేషన్, సబ్సిడీలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో అవగాహనా సదస్సులు కూడా నిర్వహించి సొసైటీల ఆధ్వర్యంలో లీజులు కేటాయిస్తామని చెప్పారు. అవసరమైన మేరకు మైనింగ్ అండ్ జియాలజీ, పరిశ్రమల శాఖ, పర్యావరణ శాఖలను కూడా సమ న్వయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి, వడ్డెర సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గగుడిలో దసరా ఏర్పాట్లు



- సెప్టెంబరు 22 నుంచి శరన్నవరాత్రులు
- తిరుమల తరహాలో రద్దీ నియంత్రణకు చర్యలు
- కమాండ్ కంట్రోల్ రూమ్ కీలకం కావాలి
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విజయవాడ(చైతన్యరథం): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవ స్థానంలో దసరా మహోత్సవ ఏర్పాట్లపై దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం జమ్మిదొడ్డి మీటింగ్ హాలులో సమీక్షించారు. నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, దేవస్థానం ఈవో శీనానాయక్ తదితర అధి కారులు పాల్గొన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న చర్యలు, దసరా ఉత్సవాల్లో రద్దీ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణలో సాంకేతికత వినియోగంపై ఉన్నతస్థాయి చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా భక్తుల సౌక ర్యాలను మెరుగుపర్చే చర్యలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సెప్టెంబరు 22 నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. 11 రోజుల పాటు 11 అలంకారాలలో దుర్గమ్మ దర్శనమివ్వనున్నా రని వివరించారు. ఈ దసరాలో కమాండ్ కంట్రోల్ రూమ్ కీలకం కావాలని, తిరుమలలో భక్తుల రద్దీ నియంత్రణలో ఏ విధానం ఉందో అదే తరహాలో భక్తులకు సరైన సమాచారం అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూలా నక్షత్రం రోజు ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించ డానికి వస్తున్నారన్న సమాచారం మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తు న్నట్లు మంత్రి తెలిపారు.

మహిళల సౌలభ్యం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం వల్ల మహి ళా భక్తు ల సంఖ్య పెరిగే సంఖ్య ఉందని, దసరా ఉత్సవాల సమయం లోనే విజయవాడ ఉత్సవాలు నిర్వహిస్తుండటంతో భక్తుల సంఖ్య పెద్దస్థాయిలో పెరుగుతుంది. ఈ సంఖ్యకు తగ్గట్టుగా అన్ని చర్య లు తీసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. త్వరలో రెవెన్యూ, దేవదాయ, హోం, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ముందుకు వెళతామని మంత్రి తెలిపారు.

**15 లోపు పూర్తి కావాలి**

దేవాదాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో అన్ని శాఖల సమన్వయం అవసరమని, అధికారులు, సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ కీలకమని దేవదాయ కమిషనర్ కె.రామ చంద్రమోహన్ అన్నారు. దేవస్థానం సిబ్బందికి అన్ని పనులపై అవగాహన ఉండాలని, 15 తేదీ లోపు అన్ని పనులు పూర్తి కావాలని, దేవదాయ శాఖ నుంచి కావలసిన అన్ని అనుమతులు ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ ఉత్సవాల్లో స్వచ్ఛంద సేవకుల పాత్ర కీలక మని, వారికి శిక్షణ ఇచ్చి సేవల్లో వినియోగించుకోవాలని ఆదేశించారు. గతం కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తుల అవసరాలకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు తెలిపారు. కొత్త హోల్డింగ్ ఏరియాలు, కంట్రోల్ రూమ్ వినియోగం, వెస్ట్ బైపాస్ వినియోగించుకుని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా భక్తులకు పూర్తి సమాచారం అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు.

# తురకపాలెం మరణాలపై సమగ్ర అధ్యయనం

- 'సర్వైలెన్స్' వ్యవస్థను పటిష్టం చేయాలి
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాద వ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జూలై నుంచి సెప్టెంబరు 3 మధ్య 23 మంది మరణించినప్పుడు అప్రమత్తం కావాల్సి ఉందన్నారు. సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్‌లతో మంత్రి సమీక్ష జరిపారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగు ణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. గ్రామంలోని ప్రజలం దరికీ కిడ్నీల పనితీరు పరీక్షలు, హెచ్బీఎ1సీ (షుగర్), బీపీ టెస్టులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తురకపాలెం ఘటన నేపథ్యంలో సర్వైలెన్స్ వ్యవస్థ లో తగిన మార్పులు చేయాలన్నారు. సమాచార సేకరణలో లోపం ఉండకూడదన్నారు. తురకపాలెంలో ఎక్కువగా నమోదైన మరణాలను ముందుగా గమనించి విశ్లేషించడంలో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరణాల వివరాలు, కారణాల నమోదుకు చర్యలు చేపడతామన్నారు. తురకపాలెంలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా గుర్తించిన అంశాలను మంత్రికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.రఘునందన్ వివరించారు. జూలైలో 10, ఆగస్టులో 10, సెప్టెంబరు 3 వరకు ముగ్గురు ప్రాణాలు విడిచా రన్నారు. తురకపాలెంలోని బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. తురక పాలెంలోని పరిస్థితులు అదుపులో ఉన్నాయని తెలిపారు.

## ఇసుక, యూరియాపై

# బహిరంగ చర్చకు సిద్ధమా?

- కొరత ఉందని జగన్‌రెడ్డి నిరూపించగలరా?
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్
- వైసీపీ పాలనలో రూ.లక్ష వరకు అమ్ముకున్నారు
- రైతులను మోసగించిన చరిత్ర మీదే
- గెలిపిస్తే పులివెందుల ప్రజలను గాలికొదిలారు
- ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి
- రాకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎవరికీ ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకున్నప్పటికీ ఇసుక కొరత ఉందని, అధిక ధరలకు అమ్ముతున్నారని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి ఎక్కడైనా ఇసుక కొరత ఉందని వైసీపీ నేతలు నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రభు త్వం నిర్ణయించిన ధరకు ఇసుక అమ్ముతున్నారా లేదా? అధిక ధరలకు అమ్ముతున్నారో వైసీపీ నేతలు బహిరంగ చర్చకు సిద్ధ మా? అని సవాల్ విసిరారు. వైసీపీ హయాంలో ఇసుక ద్వారా కోట్లాది రూపాయలు దోచుకున్నారు. వైసీపీ హయాంలో లారీ ఇసుకను రూ.40 వేల నుంచి రూ.లక్షకు అమ్మారు. ఇసుక నుంచి తైలం తీయవచ్చన్నట్లు ఇసుక నుంచి వేల కోట్లు దోచుకున్నారు. వైసీపీ పాలనలో ప్రతినెలా పార్టీ ముఖ్య నేతకు రూ.120 కోట్లు కాంట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఇసుక సమస్యలపై సీఎం చంద్రబాబు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తు న్నారు. పులివెందుల నియోజకవర్గంలో పాపాగ్ని నది, అవినాష్ రెడ్డి ఎంపీగా ఉన్న కడపలోని పెన్నా నదిలో ఎక్కడైనా ఇసుక అక్ర మ రవాణా జరుగుతుందని.. అధిక ధరలకు అమ్ముతున్నారని అన్నదమ్ములు జగన్, అవినాష్ నిరూపించగలరా? అని సవాల్ విసిరారు.

***యూరియా కొరతపై మాట్లాడటం సిగ్గుచేటు***

జగన్ కడప పర్యటనకు సంవత్సరానికి కేవలం నాలుగు రోజు లు మాత్రమే వస్తారు. ప్రతిపక్షంలో ఉన్నా..అధికారంలో ఉన్నా జగన్ తీరు అదే. ఎరువుల్లో మట్టి, ఇసుక కలిపి రైతులను మోసం చేసిన రవీంద్రనాథ్‌రెడ్డిని పక్కన పెట్టుకుని యూరియా కొరత గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు. ఎరువుల కొరతపై వ్యవ సాయ శాఖ చర్యలు తీసుకుంటోంది. రూ.265 కంటే ఒక రూపా యి ఎక్కువగా అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రం లో ఎక్కడా యూరియా కొరత రాకుండా సీఎం చంద్రబాబు చూస్తున్నారు. బ్యాంకుల వద్ద క్యూలో నిల్చున్న రైతులు యూరియా కోసం నిలబడ్డారని వైసీపీ నేతలు, జగన్ తప్పుడు ప్రచారం చేస్తు న్నారు. బత్తాయి, చీనీల మధ్య తేడా తెలియని జగన్ ఈ రోజు రైతుల గురించి మాట్లాడుతుంటే రైతులు సిగ్గుతో తల దించుకుం టున్నారు. జగన్‌రెడ్డి పాలనలో చీనీ టన్ను రూ.48,500కు అమ్మ డం జరిగింది, కూటమి ప్రభుత్వంలో కూడా అదే ధర రైతులు అమ్ముకున్నారు. రైతుల వద్ద దళారులు 10 టన్నులకు 2.5 టన్ను లు సూట్ తీసుకుంటున్నారని జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నాడు. సూట్ అనేది 30 ఏళ్లుగా ఉంది. ఇది కొత్త అంశం కాదు. రాజశేఖర్‌రెడ్డి, జగన్ సీఎంగా ఉన్న సమయంలో సూట్ లేదా? మీ తండ్రి అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు? జగన్ కుటుంబానికి కప్పం కట్టలేక వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారు. చంద్రబాబు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అరటికి ధరలు లేవని జగన్ మాట్లాడు తున్నాడు. అరటి టన్ను పులివెందులలో రూ.13 వేలకు కొనుగో లు చేశారు. వర్షాలు తగ్గితే అరటి ధరలు పెరుగుతాయి. తల్లి, చెల్లిని పట్టించుకోని జగన్ ఈ రోజు రైతుల కష్టాల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరం. వైసీపీ పాలనలో ఉల్లి కిలో రూ.4 కూడా లేక రైతులు రోడ్లపై పారబోశారు. అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధరలపై జగన్ ఏమీ మాట్లాడలేదు. అన్నదాత సుఖీభవ ఇవ్వలేదని మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు.

***రైతులను దగా చేసింది జగన్‌రెడ్డే***

హెరిటేజ్‌లో కిలో ఉల్లిపాయలు రూ.30కు అమ్ముతున్నారని జగన్ బుద్ధి లేకుండా మాట్లాడుతున్నాడు. 8 ఏళ్ల క్రితమే హెరిటేజ్ ను ఫ్యూచర్ కంపెనీకి అమ్మేశారు. ఆ సంస్థల గురించి అసెంబ్లీలో అనేక సార్లు చర్చ జరిగింది. అయినా జగన్ బురద చల్లే పనిలో ఉన్నాడు. హెరిటేజ్ సంస్థతో చంద్రబాబుకు సంబంధం ఉందని నిరూపించే దమ్ము జగన్‌కు ఉందా? పంటల బీమా జగన్ ఎన్నిసా ర్లు ఇచ్చారో చెప్పాలి. ప్రతిపక్షంలో చంద్రబాబు అర్ధరాత్రి వరకు ధర్నా చేస్తే 2022లో జీవో ఇచ్చి పంట బీమా విడుదల చేశారు. 2019కి ముందు రబీ, ఖరీఫు రెండు పంటలకు ఇన్సూరెన్స్ ఉండేది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని పంటలకు మాత్రమే బీమా ఇచ్చి, కొన్ని పంటలకు తీసేశారు. ఇది వాస్తవం కాదా? రబీ పంటలకు ఎందుకు బీమా తీసేశారో జగన్ రైతులకు సమా ధానం చెప్పాలి. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని ఆనాడు జగన్ చెప్పలేదు. పులివెందుల ప్రజల సమస్యలపై చర్చిం చేందుకు జగన్ అసెంబ్లీకి రావాలని హితవుపలికారు. ప్రభుత్వం ద్వారా గన్‌మెన్‌లు, అటెండర్లు, జీతం పొందుతున్న జగన్‌రెడ్డి.. మరి ఎందుకు పులివెందుల ప్రజల సమ స్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి రారని ప్రశ్నించా రు. త్వరలో పులివెందుల ప్రజలు ప్రజా ఉద్యమం చేపట్టనున్నారు. అసెంబ్లీకి రానిపక్షంలో జగన్ శాసనసభకు రాజీనామా చేయాలని సూచించారు.

# కూటమి ప్రభుత్వంలో చేనేతకు మహర్దశ

- నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు
- చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్‌తో వీవర్ కార్డు
- అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా చేనేత వస్త్రాలు
- చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత



విజయవాడ (చైతన్యరథం): దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత, హస్తకళల ప్రదర్శన ఏర్పాటు చేశామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. విజయవాడలోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025)ను గురువారం ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి మంత్రి సవిత సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు.

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్‌ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్‌కు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్లను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహన పెంచుతున్నామన్నారు. చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోందన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేత వస్త్రాలు ధరిస్తున్నారన్నారు. దీనివల్ల చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగి, నేతన్నల్లో ధైర్యంతోపాటు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. ప్రతి నేతన్న కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నామన్నారు. చేనేత ఉత్పత్తులపై నేతన్నలకు క్యూఆర్ కోడ్‌తో కూడిన వీవర్ కార్డులు అందిస్తున్నామని, దీనివల్ల చేనేత ఉత్పత్తుల తయారీ వివరాలు తెలుసుకోవచ్చున్నారు. యువత, మహిళలు, చిన్న పిల్లలను ఆకట్టుకునేలా అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత దుస్తులను ఆన్ లైన్ లో ఉంచటంతోపాటు, డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

# పుష్కలంగా యూరియా



- సీఎం చంద్రబాబు దూరదృష్టితో సమృద్ధిగా నిల్వలు
- సహకరిస్తున్న కేంద్రం - కొరత లేకున్నా వైసీపీ దుష్ప్రచారం
- రైతుల్లో ఆందోళనకు సైకో బ్యాచ్ కుట్ర
- బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో యూరియా పుష్కలంగా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్, టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో యూరియా కొరత లేనప్పటికీ వైసీపీ సైకో బ్యాచ్ మాత్రం అసత్య ప్రచారంతో రైతులను ఆందోళనకు గురిచేసేందుకు కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో రైతులకు ఖరీఫ్ పంటల కోసం పెట్టుబడి సమస్య లేకుండా పోయింది. అందుకే రైతులు సంతోషంగా సాగుకు ఉపక్రమించారు. అయితే రైతుల ఆనందం వైసీపీ రాక్షస మూకకు నచ్చడం లేదు. అందుకే లేని సమస్యను ఉన్నట్లు చూపిస్తూ రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోంది. తప్పుడు రాజకీయాలు చేసి వికృతానందం పొందుతోందన్నారు. రాష్ట్రంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. కానీ సైకో బ్యాచ్ మాత్రం సోషల్ మీడియా వేదికగా, ఆ పార్టీ కరపత్రిక అయిన అవినీతి పత్రిక 'సాక్షి' లో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తోంది. "ఎరువులు లేవు" అని అబద్ధాలను రైతులపై రుద్దుతోంది. రైతులను భయాందోళనలకు గురి చేసి, ప్రభుత్వం మీద బురద చల్లడమే వీరి అసలు ఉద్దేశమని విజయ్‌కుమార్ ధ్వజమెత్తారు.

**గతేడాదికి మించి కేటాయింపులు**

వాస్తవానికి ఈసారి గతేడాదికంటే ఎరువులు మరింత ఎక్కువగా రాష్ట్రానికి వచ్చాయి. ప్రస్తుతం 94,892 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. అదనంగా కేంద్రం 53 వేల టన్నులను గత మంగళవారం విడుదల చేసింది. సెప్టెంబర్ చివరికి 2.71 లక్షల టన్నులు రైతులకు అందుబాటులో ఉంటాయి. అదే సమయంలో రబీ కోసం కేంద్రం ఇప్పటికే 9.38 లక్షల టన్నులు కేటాయించింది. అంటే రైతులకు ఎరువుల సమస్య ఉండదనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. కాకినాడ, కృష్ణపట్నం, గంగవరం పోర్టుల ద్వారా భారీ ఎత్తున యూరియా రాష్ట్రానికి చేరుతోంది. గత ఏడాది ఇదే సమయంలో 3 లక్షల మెట్రిక్ టన్నులు వాడితే, ఈసారి ఇప్పటికే 3.88 లక్షల టన్నులు రైతులు వాడేశారు. అంటే 88 వేల టన్నుల యూరియా ఎక్కువ వినియోగించారు. అయినా రైతులకు ఎక్కడా కొరత అనే మాట వినిపించలేదు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుగానే కేంద్రంతో చర్చలు జరిపి నిల్వలు పెంచింది. గతేడాదితో పోలిస్తే యూరియా 91 వేల టన్నులు, డీఏపీ 16 వేల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 1.20 లక్షల టన్నులు అదనంగా రాష్ట్రానికి వచ్చాయి. జులై నెలలోనే కేంద్రంతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఫలితంగా కేంద్రం నుండి అదనపు కేటాయింపులు సాధించగలిగారు. మార్క్‌ఫెడ్ ద్వారా 78% ఎక్కువ ఎరువులు రైతులకు అందాయి. రికార్డు స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండడం సీఎం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

**రైతులకు ఇబ్బంది లేకుండా..**

ఈ ఏడాది యూరియా తయారీలో దేశవ్యాప్తంగా పలు ఇబ్బందులు వచ్చాయి. రామగుండం ఫ్యాక్టరీ 78 రోజుల పాటు మూతపడింది. ఒడిశాలోని తాల్చేర్ ప్లాంట్, మన రాష్ట్రంలోని నాగార్జున ప్లాంట్లు కూడా సమస్యలను ఎదుర్కొన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సహజ వాయువు ధరలు పెరగడం, ఎర్ర సముద్రంలో యుద్ధాలు, షిప్పింగ్ సమస్యలు, చైనా ఎగుమతులు తగ్గించడం.. పలు కారణాలతో యూరియా కొరత పెరిగింది. యూరియా ఉత్పత్తిలో నెలకొన్న కొన్ని సమస్యలను ముందే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో జులై మొదటి వారంలోనే టీడీపీపీ నేత లావు కృష్ణ-దేవరాయలు నాయకత్వంలో పార్టీ ఎంపీలు ఢిల్లీలో కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి యూరియా విషయమై విజ్ఞప్తి చేశారు. మంత్రి నారా లోకేష్ కూడా యూరియా విషయమై ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో చర్చించారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ఏపీలో మాత్రం కేంద్రం-రాష్ట్రం సమన్వయంతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందుగానే సరఫరా చేయగలిగారు. ఎరువులు ఇతర అవసరాలకు మళ్లించకుండా ప్రభుత్వం డేగకళ్లతో పర్యవేక్షిస్తోంది. ఇప్పటివరకు రూ.3 కోట్ల విలువైన 1,284 టన్నులు సీజ్ చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని విజయ్ కుమార్ తెలిపారు.

**అబద్ధాల జగన్**

అన్ని వాస్తవాలు స్పష్టంగా కనిపిస్తున్నా, వైసీపీ నాయకులకు మాత్రం అబద్ధమే ఆక్సిజన్. ఎరువులు పుష్కలంగా ఉన్నా, "లేవు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు" అంటూ తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి తన అయిదేళ్ళ పాలనలో ఒక్కసారి కూడా ఎరువుల కొరత రాలేదని ఎంతో సునాయాసంగా అబద్ధాలు చెబుతున్నారు. ఆయన పాలనలో ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్, సరఫరాలో అస్తవ్యస్థ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి అందరికీ తెలిసిందే. దీనిని మరుగున పెట్టి ప్రతిరోజూ కూటమి ప్రభుత్వంపై అబద్ధాలతో దుమ్మెత్తిపోయటమే పనిగా పెట్టుకున్నారు. కానీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతుకే మొదటి ప్రాధాన్యత అనే స్ఫూర్తితో రికార్డు స్థాయిలో ఎరువులు అందించామని విజయ్ కుమార్ తెలిపారు.

# చుక్కల భూమి నుంచి తొలగించండి

- గత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం
- ప్రజావినతుల్లో బాధితుడి వినతిపత్రం



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో భూ సమస్యలపై అర్జీలు వచ్చాయి. తమ గ్రామంలో 2001లో సర్వే నెంబర్లు 5-1, 5-2లలో కలిపి 7-54 సెంట్ల భూమిని స్థానిక రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటున్నట్లు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలం లింగారెడ్డిపల్లికి చెందిన తాళపరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. అయితే తన భూమి చుక్కల భూమిగా నమోదైందని వివరించారు. దీనిపై వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా కాలయాపన చేయడంతో పాటు కలెక్టర్‌కు ఫైల్ పంపడంలో నిర్లక్ష్యం వహిం చారని ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆర్సీబీ నెం.112/2025, తేదీ 05.03.2025న ఫైల్ సంయుక్త కలెక్టర్, నెల్లూరు వారికి పంపిన ప్పటికీ ఇంకా పరిష్కారం కాలేదని.. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఏపీ గిరిజనుల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి అర్జీలు స్వీకరించారు.

**భూ సమస్యలపై ఫిర్యాదులు**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తూరు గ్రామంలో తమకు ఉన్న 8 సెంట్లు స్థలంలో కొంత ఆక్రమించి తన స్థలానికి పక్కనే నివసించే గోసుల వెంకటస్వామి, గోసుల నాగేశ్వరరావు, గోసుల తిరుపాలమ్మ, బిట్ర వెంకయమ్మలు ప్రహరీ గోడను విస్తరించి గేటు పెట్టి ఆక్రమించారని గుంటూరు గుంటూరు జిల్లా రెడ్డిపాలెంకు చెందిన బిట్రు వెంకయ్య ఫిర్యాదు చేశారు. తన స్థలంలోకి వెళ్లకుండా అడ్డుపడుతూ బెదిరిస్తూ కర్రలతో దాడి చేస్తు న్నారని, వారిపై చర్యలు తీసుకుని తమ స్థలం తమకు ఇప్పిం చాలని వినతిపత్రం ఇచ్చారు.

తమ గ్రామంలో వ్యవసాయ బోరుకు విద్యుత్ సరఫరా కోసం మూడేళ్లుగా తిరుగుతున్నట్లు సత్యసాయి జిల్లా అమడగూరు మండలం బావిచెరువుపల్లి గ్రామానికి చెందిన సీ.లక్ష్మీదేవి తెలిపిం ది. విద్యుత్ సామగ్రికి రూ.79,405 డబ్బులు కట్టాక సగం మెటీరి యల్ ఇచ్చారని.. ఇంకా సగం ఇవ్వాల్సి ఉంది. లైన్‌మెన్ సునీల్ నాయక్ మీ పని కాకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని..ఆయనపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

తమకు గుంటూరు జిల్లా పెందనందిపాడులో 2.16 సెంట్లు పట్టా భూమి ఉండగా తన తల్లి గత మే 31న మరణించాక 1.10 సెంట్ల భూమిని తమ పేరు మీద మార్చుటకు అన్ని పత్రాలు తహసీల్దార్ కార్యాలయంలో ఇచ్చామని ఎన్టీఆర్ జిల్లా విజయవా డకు చెందిన విధ్యాధరరావు తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా భూమి తమ పేరు మీద మార్చలేదని ఫిర్యాదు చేశారు.

తమ గ్రామంలో పొలానికి సంబంధించిన పాస్‌బుక్‌లో తన పేరు మద్దిపాటి రత్నం s/o కృష్ణ అని ఉండగా ఆధార్‌లో మద్దిపా టి రత్నకుమార్ అని ఉందని తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామానికి చెందిన మద్దిపాటి రత్నం తెలి పారు. పొలం విక్రయానికి ఆధార్ మార్చుకోమని చెబుతున్నారని, పలుమార్లు ప్రయత్నాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేద ని, సమస్య పరిష్కరించాలని కోరారు.

# మహిళల రక్షణ, చట్టాలపై శిక్షణ

- డామన్ డయ్యూలో 12 నుంచి మూడురోజులు జాతీయస్థాయిలో నిర్వహణ
- రాష్ట్రం నుంచి అధికారులను పంపండి
- సీఎస్‌ను కోరిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్



అమరావతి (చైతన్యరథం): మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ గురువారం సీఎస్ విజయానంద్‌ను కలిశారు. జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్రం తరపున అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల రక్షణ, చట్టాలు, భద్రతపై అవగాహన కార్యక్రమాలను సీఎస్‌కు వివరించారు. జాతీయ మహిళా కమిషన్, లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి అధికారులతో పాటు పోలీసు అధికారులను నామినేట్ చేయాలని కోరారు. సెప్టెంబరు 12 నుంచి 14 వరకు డామన్ డయ్యూలో జరుగుతున్న జాయింట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి అధికారులు హాజరయ్యేలా జాతీయ మహిళా కమిషన్ చర్యలు తీసుకుందని వివరించారు. ఈ శిక్షణలో పౌర, పోలీసు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, మహిళా సంక్షేమ పథకాలు, చట్టాల అమలులో మెరుగుదల, అలాగే భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నగరిక సురక్షా సంహిత 2023 వంటి కొత్త చట్టాలపై ఉన్నతాధికారులకు తాజా పరిజ్ఞానం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతుంది. అదేవిధంగా రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల రక్షణ, హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అంశాన్ని సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు.

## నగరాభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

●శాసనసభ్యులు వనమాడి కొండబాబు వెల్లడి



కాకినాడ (చైతన్యరథం): నగరాభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను నేడు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్లను వేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దుమ్ములపేట నుండి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్లను గురువారం శాసనసభ్యులు కొండబాబు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో రోడ్ల నిర్లక్ష్యానికి గురయ్యాయని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం మరియు కాకినాడ బీచ్‌కు వెళ్లే ప్రధాని రహదారి పెద్దపెద్ద గొంతులు ఏర్పడి రోడ్డు పాడై ప్రమాదాలు జరిగిన గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రమణయ్యపేట నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం అర కిలోమీటర్ రోడ్డు వెయ్యలేకపోగా డంపింగ్ యార్డ్ చెత్తతో రోడ్డుపై అడ్డుగా వేసి ప్రజలు రాకపోకలు సాగించలేని విధంగా తయారు చేశారని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రహదారి గుండా నిత్యం వేల వాహనాలు పోర్టుకు మరియు ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం సాగిస్తుంటాయని, నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చి నూతన రోడ్డు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు మరియు స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లం రాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడుపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్, మోస పేతురు, అర్జల్ల దాసు, చీకట్ల ఆనంద్, మోస అబ్బాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు

● సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పెద్దన్నగా, పేదల పెన్నిధిగా, పేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో కాపు కళ్యాణ మండపం గురువారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి 98 చెక్కులు, 4 ఎల్ఓసీలు మొత్తం 102 మందికి రూ.57,84,809లు సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 18 దఫాలుగా 434 మందికి రూ. 3.50కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలుకాని, ఇన్సూరెన్సు లేని పేద వర్గాల వారు ఆస్తులు అమ్ముకుని, అప్పుల పాలై గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయం కోసం ఎదురు చూస్తూ ఉంటే అరకొరగా, తమ వంధి మాగధులకు మాత్రమే ఇచ్చిన దుస్థితి జగన్ హయాంలో నెలకొని ఉండేదని వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక చేతికి వెన్నెముక లేదు అన్నట్లుగా విరివిగా పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతుందని అన్నారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 18 మందికి రూ.11.05 లక్షలు,రావులపాలెం మండలానికి చెందిన 38 మందికి రూ.22.33 లక్షలు, కొత్తపేట మండలానికి చెందిన 30 మందికి రూ.16.27 లక్షలు, ఆలమూరు మండలానికి చెందిన 16 మందికి రూ.8.18లక్షలు, 4 ఎల్ఓసీలకు గాను రూ.8.10లక్షలు మొత్తం 102 మందికి రూ.57,84,809ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే అదితి

విజయనగరం (చైతన్యరథం): 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరారు. గురువారం విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సంపూర్ణ పారిశుద్ధ్యం నెలకొల్పేందుకు ప్రభుత్వం కొత్తగా అందించిన 8 చెత్త తరలింపు ట్రాక్టర్లు, జేసీబీని ఆమె ప్రారంభించారు. ప్రజలందరూ ఆరోగ్యమైన జీవితం గడిపేందుకు ప్రభుత్వం సంపూర్ణ పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వైసీపీది రప్పా రప్పా.. మాది అభివృద్ధి మంత్రం

● స్త్రీశక్తితో మహిళా సాధికారత... చెప్పింది చెప్పినట్లు చేసిన ఘనత కూటమిదే

● గుంటూరు తూర్పు నియోజకవర్గ స్త్రీశక్తి కార్యక్రమంలో మంత్రి సవిత, ఎమ్మెల్యే నసీర్, ఎమ్మెల్సీ ఆలపాటి



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం రప్పా రప్పా అంటుంటే కూటమి ప్రభుత్వం అభివృద్ధి మంత్రం పఠిస్తోందని చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన స్త్రీశక్తి కార్యక్రమాన్ని గుంటూరులో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ మంత్రి రాజకుమారి, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సభకు ఎమ్మెల్యే నసీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ జగన్ స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్ద పీట వేశామని తెలిపారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని లిఖించామని చెప్పారు. ఉల్లి, మిర్చి గురించి జగన్ మాట్లాడుతుంటే రైతులు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉల్లి, మిర్చి రైతుల గురించి చంద్రబాబు నాయుడుకు తెలిసినంత రాష్ట్రంలో మరెవరికీ తెలియదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అందుకే రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని వివరించారు. రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, యువత ఉజ్వల భవితకు దిశానిర్దేశం జరుగుతోందని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు కలలు సాకారం చేశామన్నారు. తల్లికి వందనంతో ప్రతి ఇంటా బిడ్డల చదువులకు భరోసా కల్పించామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించి ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నారని అన్నారు. యువనేత, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ బలపడిందని, దీంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం నారా లోకేశ్ కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నారని వివరించారు. ఎంఎంఎంఈ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది కదా మహిళా లోకానికి నిజమైన సాధికారత అని పేర్కొన్నారు.

**సూపర్ సిక్స్ సూపర్ హిట్: ఎమ్మెల్యే నసీర్**

రాష్ట్రంలో చెప్పిన మాట చెప్పినట్లు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ మైనారిటీ ప్రజానీకం అధికంగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సూపర్ సిక్స్ పథకాలతో అధిక శాతం మంది లబ్ధి చేకూరిందని అన్నారు. ఐదేళ్లపాటు అభివృద్ధి సంక్షేమంలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు నాయుడు సహకారంలో అభివృద్ధిలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా బిడ్డలను పాఠశాలలకు పంపిస్తున్న తల్లుల ఆనందమే స్త్రీశక్తి అని పేర్కొన్నారు. ప్రతి రోజూ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళల మోముల్లో కనిపించే ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదమని స్పష్టం చేశారు.

**చిన్న పిల్లలను మోసం చేసిన మేనమామ జగన్: ఎమ్మెల్సీ ఆలపాటి**

గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పేరిట చిన్న పిల్లలను సైతం మోసం చేసిన మేనమామగా జగన్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజా విమర్శించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని ఒకేతాటిపై నడిపిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కూటమి నేతలు చిట్టాబత్తుని చిట్టిబాబు, జాగర్లమూడి శ్రీనివాసరావు, దాసరి రాజా మాస్టర్, జీ రాఘవేంద్ర, గుడిపల్లి శైలజ, షేక్ గౌస్, పోతురాజు సమత, యల్లావుల అశోక్, ముప్పవరపు భారతి, వేముల జ్యోతిపద్మజ, షేక్ మీరావలి, కన్నా రజని, వేల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 15 రోజుల పాటు అన్ని రైతుసేవా కేంద్రాలు తెరిచి ఉంచాలి

అనకాపల్లి పట్టణం: అనకాపల్లి జిల్లాలో రైతులకు యూరియా కొరత లేదని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా 15 రోజులపాటు అన్ని రైతు సేవా కేంద్రాలు తెరిచి ఉంచాలని ఆమె సూచించారు. కేంద్రాల వద్ద గ్రామ వీఆర్వో, మహిళా పోలీస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా జరగాలని ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ అధికారులతో పరిశీలన చేసి యూరియా పంపిణీ సక్రమంగా జరిగిందని నివేదికను అందజేశారు.



## మాజీ ఎమ్మెల్యే వర్మకు భద్రత కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

పిఠాపురం (చైతన్యరథం): తెలుగుదేశం నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకు ప్రభుత్వం భద్రత కల్పించింది. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో వర్మ ప్రత్యేక సమావేశమయ్యారు. దాంతో ప్రభుత్వం ఇద్దరు గన్మెన్లను వర్మ భద్రతా నిమిత్తం పిఠాపురంకు పంపించారు. ఎన్నికల తర్వాత నుంచి వర్మకు నామినేటెడ్ పోస్టు ఇస్తారని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.



## ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు పాటుపడాలి

శ్రీకాకుళం (చైతన్యరథం): ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు పాటుపడాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని చారిత్రక ప్రసిద్ధి కలిగిన ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆలయాల కమిటీల నియామకం పారద ర్శకంగా జరుగుతున్నాయన్నారు. హిందూ దేవాలయాలు సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాలక మండలి అధ్యక్షుడిగా పొందంకి దేవేంద్రనాయుడు, సభ్యులుగా బెహరా శ్రీదేవి, కోరాడ రమేష్, కటారి అరుణ, పొదిలాపు అమరవాణి, కొంద్ర అరుణలతో ప్రమాణ స్వీకారం చేయించారు.



# కూటమి ప్రభుత్వం...సూపర్ సిక్స్... సూపర్ హిట్

**• వేమూరులో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ విజయవాలను పురస్కరించుకుని గురువారం స్థానిక ఎన్టీఆర్ పురవేదిక వద్ద విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించబడిందని, అదేవిధంగా తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి మరిన్ని సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం హామీ ప్రకారం విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. మహిళల సామాజిక - ఆర్థికస్థితి మెరుగుపర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువత, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ వంటి 5 రకాల బస్సుల్లో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు అని తెలిపారు. ఈ పథకం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు రూ.1000-రూ.1500 వరకు ఆదా అవుతుందని, ప్రభుత్వం ఏటా సుమారు రూ.1,942 కోట్లు ఖర్చుచేసి ఈ పథకాన్ని కొనసాగిస్తోందన్నారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, గ్రామీణ మహిళలకు ఉచిత బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో స్త్రీ నిధి ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటక, సాంస్కృతిక, చారిత్రాత్మక వైభవానికి వేదిక విజయవాడ

**• విజయవాడ ఉత్సవ్ పేరుతో దసరా నవరాత్రులు నిర్వహిస్తామన్న ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): దసరా నవరాత్రులను జరుపుకునేందుకు విజయవాడ నగరం పదకొండు రోజుల పాటు "విజయవాడ ఉత్సవ్" పేరుతో చారిత్రక మరియు సాంస్కృతిక వైభవానికి చిహ్నంగా మారనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌తో అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా, ఎంపీ కేశినేని శివనాథ్ దసరా నవరాత్రుల సందర్భంగా 11 రోజుల పాటు నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి వివరించారు. పర్యాటక, సాంస్కృతిక మరియు చారిత్రక వైభవానికి విజయవాడ వేదిక కానుంది.సినీ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం, పద్య గద్య నాటక ప్రదర్శనలు, 40 ఎకరాల్లో ఎగ్జిబిషన్ ప్రదర్శన ఆకట్టుకోనుంది. కృష్ణా నదిపై కేరళ తరహా బోట్ రేసింగ్ నిర్వహించబడుతుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద సిడ్నీ హార్బర్ బ్రిడ్జి తరహా బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.అంతరించిపోతున్న జానపద కళాకారులను ప్రోత్సహించడానికి గిన్నిస్ రికార్డు దిశగా ప్రదర్శనలు నిర్వహిస్తామని, ఈ ఉత్సవం దసరా పండుగ అంటే విజయవాడ అనే పేరు దేశమంతటా ప్రతిధ్వనించేలా ఈ ఉత్సవం జరుగుతుందని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

# రైతన్నల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేద్దాం:ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని రైతాంగ అభ్యున్నతే ఎజెండాగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో అందరం కలిసి పని చేద్దామని కూటమి నాయకత్వానికి ఆయన పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు మండలం పెంజేంద్ర వ్యవసాయ పరపతి సహకార సంఘాల నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గురువారం ఉదయం ఘనంగా జరిగింది. ముందుగా కార్యక్రమంలో పాల్గొన్నందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామ పొలిమేరలో కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు, రైతులు ఆత్మీయ స్వాగతం పలికారు. పెంజేంద్ర పాలకోడు డ్రైన్‌కు మరమ్మతులు నిర్వహించి సమస్య పరిష్కరించినందుకు... స్థానిక రైతులు ఎమ్మెల్యే రాముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బొప్పన శివప్రసాద్, డైరెక్టర్లు పెనుమాక చిట్టిబాబు, సయ్యద్ ఖరీదులను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు... గుడివాడ నియోజకవర్గ రైతాంగ అభ్యున్నతే ఎజెండాగా పనిచేస్తూ అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. గ్రామాల్లోని రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి నాయకత్వం అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తేపై స్థాయికి వెళ్లి పరిష్కరిస్తానన్నారు. సహకార సంఘాల కమిటీలుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ తమ పదవులను బాధ్యతగా భావిస్తూ రైతాంగానికి చేయూతనిచ్చే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రైతాంగ సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయం : దేవినేని ఉమా

**●కంచికచర్లలో పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం**



కంచికచర్ల (చైతన్యరథం): కంచికచర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. చైర్మన్‌గా గుత్తా వీర వెంకటరత్నం సభ్యులుగా గూడవల్లి కొండలరావు, యాదాల వెంకటేశ్వరరావు ప్రమాణం చేశారు. ఈ వేడుకకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... సొసైటీ అభివృద్ధి, ఎరువుల సరఫరా ప్రాధాన్యం, సొసైటీ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. రైతులు సంఘటితంగా ఉండి మద్దతు ధర కంటే ఒక్క పైసా కూడా తక్కువకు పంట అమ్మకూడదని అన్నారు. దళారులు తక్కువ ధరకు అడిగినా మోసపోవద్దని స్పష్టం చేశారు.

**రైతులకు అండగా తంగిరాల సౌమ్య**

"రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, పార్టీ మూలాలను గుర్తుపెట్టుకొని అందరికీ న్యాయం చేస్తున్నారు. ఆమెను అందరూ అభినందించాలన్నారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య రైతుల కోసం కట్టుబడి పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

జనవరి నుండి జూన్ మధ్యలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని గుర్తుచేసిన ఉమామహేశ్వరరావు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# రైతు ద్రోహి జగన్‌రెడ్డి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**● రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చిన ఘనుడు జగన్**

**●కట్ట యూరియా కోసం రైతులు ఆర్బీకేల వద్ద పడిగాపులు పడేలా చేశాడు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో రెండోస్థానంలో నిలిపిన ఘనుడు.... నేడు కూటమిప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని చెబుతుంటే నేలతల్లి సిగ్గుతో తలదించుకుంటోంది. రైతుభరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి.. చిన్నచిన్న అవసరాలకు కూడా రైతుల్ని యాచించే స్థితికి తీసుకొచ్చిన రైతు ద్రోహి జగన్. న్యాయంగా రైతులకు దక్కాల్సిన విత్తనాలు.. ఎరువులు.. యంత్రపరికరాలు.. టార్పాలిన్లను కూడా వైసీపీ నేతలు దారిమళ్లించి సొమ్ము చేసుకుంటున్నా జగన్ ఏనాడు నోరెత్తలేదు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతుల్ని వంచించింది జగన్ కాదా? రీసర్వే పేరుతో రైతులకు భూ సమస్యలు తీసుకొచ్చింది జగన్ కాదా? వైసీపీ ప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు పచ్చి అబద్ధాలు. ఆనాడు కట్టయూరియా కోసం రైతులు వైసీపీనేతల్ని బతిమాలుకుంటూ, ఆర్బీకేల వద్ద పడిగాపులు పడ్డారు. రైతుల్ని కూడా కుల..మతప్రాంతాల ప్రాతిపదికన విభజించిన కుహాన రాజకీయనాయకుడు జగన్. ధాన్యం కొనుగోళ్లలో రైతుల్ని మోసగించి, ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పెడితే, కూటమిప్రభుత్వం వచ్చాక రూ.1674కోట్లు రైతులకు జమచేసింది వాస్తవం కాదా? కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతుల్ని మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే. పంటనష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వాలు అందించే ఫసల్ బీమా (పంటలబీమా) సొమ్మును జగన్ ప్రభుత్వం మూడేళ్లపాటు చెల్లించలేదని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పార్లమెంట్ లో చెప్పింది నిజం కాదా? జగన్ రైతులకు చేసిన మోసం ఆకాశమంత.. ఐదేళ్లల్లో వారికి చేసిన సాయం మాత్రం గుప్పెడంత.

**2029 ఎన్నికల్లో జగన్ కొత్త నినాదం వైనాట్ 11..**

జగన్ నరనరాన విద్వేషం... అణువణువూ అహంకారమే. అందుకే కూటమిప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు. నిత్యం తన అవినీతిమీడియాలో, పేటీఎమ్ బృందంతో ప్రజాప్రభుత్వంపై విషం చిమ్మకపోతే జగన్‌కు మంచినీళ్లు కూడా మింగుడుపడవు. తన హయాంలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్.. నేడు ఏ ముఖం పెట్టుకొని చంద్రబాబు కష్టంతో పులివెందులకు చేరిన కృష్ణా జలాలకు హారతులిచ్చాడో తన నియోజకవర్గప్రజలకు సమాధానం చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో నిలదీశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాం : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు శివారు మంగళాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 52 మంది ఎస్టీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పందుల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న 52 మంది పందుల పెంపకందార్లను వారు పెంచుతున్న జీవాలతో సహా అంటు వ్యాధులు నివారణ పేరుతో 2000 సంవత్సరం పాతపాడు శివారు మంగళాపురం గ్రామానికి తరలించారు. గత ప్రభుత్వంలో వీరికి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతో సమస్య ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి రావటంతో వెంటనే స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారు. ఈ మేరకు గ్రామంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేసిన అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ ప్రస్తుతం వీరు ఉంటున్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించామని ఇందులో భాగంగా నూతన విద్యుత్ లైన్ల నిర్మాణం కోసం రూ 70 లక్షలు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఇతరత్రా సమస్యలను సత్వరమే పరిష్కారించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేలమందికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు.

# మళ్ళీ భారీగా సీఎం సహాయనిధి పంపిణీ

**చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి, 99 మందికి రూ.73.97 లక్షలు మంజూరు**



వేదాయపాళెం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 379 మందికి రూ.4 కోట్లు సాయం అందించామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో బాధితులకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి అనే పదాన్ని ప్రజలు మరిచిపోయారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ తీరుతో డబ్బులు రాక విసుగెత్తిపోయిన కిమ్స్(బొల్లినేని), అపోలో వంటి ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ కింద సేవలందించలేమనే పరిస్థితికి వచ్చారన్నారు. ఫలితంగా ప్రజలు అప్పులు చేసి మరీ ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్నారన్నారు. ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి పెడితే సీఎం చంద్రబాబు నాయుడు ఉదారంగా సాయం అందిస్తున్నారన్నారు. ఒక్కో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల సాయం అందుతోందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున బకాయిలు పెట్టడంతో ఆరోగ్యశ్రీ పథకం నుంచి చాలా ఆస్పత్రులు వైదొలిగాయన్నారు. చెన్నైలోని అడయార్ కేన్సర్ ఆస్పత్రికి వైద్యం కోసం వెళ్లినా ఏపీ ప్రభుత్వం బకాయిలు కట్టదనే పరిస్థితి తెచ్చారన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పథకంపై బాధ్యత చూపకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు సాయం అందించడంలో సోమిరెడ్డి ముందుంటారని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. రాష్ట్రం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో రూ.4 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద తేవడం అంటే చిన్న విషయం కాదన్నారు. ప్రాణాలను కాపాడుకునేందుకు ఆస్తులు, బంగారు నగలు తాకట్టుపెట్టడంతో పాటు వడ్డీలకు అప్పులు తెచ్చిన వారికి ఈ ఆర్థికసాయం పెద్ద ఊరటనిస్తుందన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, నాయకులకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.



# కాణిపాక స్వామికి శ్రీవారి పట్టువస్త్రాలు

**ఆనవాయితీ ప్రకారం సమర్పించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతి, (చైతన్యరథం): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తితిదే తరపున చైర్మన్ బీఆర్ నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. కాణిపాకంలో శ్రీ వరసిద్ధి వినాయకుడి తిరుకల్యాణం సందర్భంగా ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా తితిదే తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. తొలుత అర్చకులు తితిదే చైర్మన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణం చేసి గర్భాలయంలో స్వామివారికి వస్త్రాలు సమర్పించారు.

# గ్రామీణ బుచ్చిలో వైసీపీ ఖాళీ

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



కోవూరు, (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజారంజక పాలనకు ఆకర్షితులై వైసీపీ నాయకులు టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. బుచ్చిరెడ్డి పాళెం రూరల్ మండలం నాగమాంబాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఒంటేరు శ్రీహరి పులి విజయ్‌కుమార్, యరగల శ్రీనివాసులు, అంబాటి శ్రీనివాసులు, షేక్ నాగూర్, బి. శశిదర్, షేక్ మౌలాలి, గడ్డం శివ, జి. శ్రీనివాసులు, షేక్ షారుఖ్, కరీంపాటి చంద్ర, చినిగి వంశీ, అంబటి చైతన్య, ముక్కు శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని వీపీఆర్ నివాసంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంలో కలిసి పని చేసుకోవాలని సూచించారు. ప్రజలతో మమేకమై సచివాలయ సిబ్బంది సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ఐకమత్యంగా గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొత్తగా టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము టిడిపిలో చేరుతున్నట్టు నాగమాంబాపురం నాయకులు తెలిపారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు బీదా గిరిధర్, బుచ్చి మండల టీడీపీ నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తల హరికృష్ణ, మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా పుట్టపర్తి

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మారుద్దామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా మారుద్దామని పుట్టపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సిందూర పేర్కొన్నారు. పట్టణంలో ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో మున్సిపల్ అధికారులు చైతన్యం తీసుకురావాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గిస్తూ వాటిని పూర్తిగా నిషేధించేలా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువుగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు, బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఇకపై పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్, ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.




# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు జేజేలు

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు**

బాపట్ల, (చైతన్యరథం): సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళలకు ఆర్థిక భరోసా కలిగించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపేందుకు బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి పిట్టలవానిపాలెం వరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో ఉచిత బస్సు ప్రయాణం గురించి ముచ్చటించారు. అనంతరం పిట్టలవానిపాలెం గ్రామంలో స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పిట్టలవానిపాలెం సెంటర్ వద్ద "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యేనరేంద్ర వర్మ రాజు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇచ్చాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అన్న దానికి నిదర్శనం స్త్రీశక్తి పథకం. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ ఆర్థికంగా వెసులుబాటు అందుకుంటున్నారని అన్నారు. మహిళాలోకం స్త్రీశక్తి పథకానికి నీరాజనాలు పలుకుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభలకు మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. తల్లికి వందనం - ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తూ పిల్లల విద్యకు అండగా నిలిచారాని, దీపం పథకం క్రింద - ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు.మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని అన్నారు.అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేసారు.



## యూరియాపై వైసీపీ విషప్రచారం

### కొరత లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ



ఆమదుగూరు, (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమదుగూరు మండలం చీకిరోళ్ళపల్లిలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పెద్దక బయారెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఇటీవల మృతి చెందిన సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన బయా రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు అవసరమైనంత యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకే వైసీపీ నాయకులు యూరియా కొరత అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రైతులు కోరిన వెంటనే వారికి అవసరం మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా ఎరువులు స్థానికంగా అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. వర్షాకాలంలో అక్కడక్కడ వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు కావాల్సినంత యూరియా ఎరువులను సరఫరా చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఎరువులు కొరత ఉన్నట్లు మా దృష్టికి లేదా స్థానిక వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యూరియా ఎరువులను ఎక్కడైనా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే సంబంధిత వ్యవసాయఅధికారులు, సిబ్బంది, సంబంధితవ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. గురువారం బుక్కపట్నం మండలం గూనిపల్లి లో కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా రైతులకు 140 బస్తాల ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. జిల్లాకు పది టన్నులు వరకు యూరియా ఎరువులు వచ్చాయని అదేవిధంగా శుక్రవారం మరో 12 టన్నులు యూరియా ఎరువులు జిల్లాకి రానున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. యూరియా ఎరువులు లేవనీ రైతులెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు అమడ గూరు మండల టిడిపి నాయకులు మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు శ్యామ్ బాబు, శివారెడ్డి, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప బోడెప్ప నాగేంద్ర కుమార్ రెడ్డి, కుమార్‌రెడ్డి, రామకృష్ణ, భాస్కర్ ఆకులపల్లి రామచంద్ర రెడ్డి, రఘువీరారెడ్డి, రాధిక, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు

### పరిశీలించిన ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు

అనంతపురం, (చైతన్యరథం): పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఈ నెల 10వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేపడుతున్న పనులను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ స్థానిక నాయకులు పరిశీలించారు.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దగ్గరుండి అక్కడ చేపడుతున్న పనులను చూపిస్తూ సభా వేదిక, ప్రజలు, కార్యకర్తల గ్యాలరీలు, వాహనాల పార్కింగ్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వచ్చే ఎంట్రీలను ఎక్కడ పెట్టాలనే విషయాలను మ్యాప్ ద్వారా చూపించారు. ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు.

## బుద్ధిహీనులు వైసీపీ నేతలు

### కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి



కడప, (చైతన్యరథం): కడప జిల్లా అభివృద్ధి కోసం కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్‌పై వైపీసీ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి ఎద్దేవా చేశారు. వేరే వాళ్ల నుంచి వైసీపీని లాక్కొని ఊరేగుతున్నదెవరో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. చంద్రబాబు తెచ్చిన కియా కంపెనీ, కనకదుర్గ పైవంతెనను వైసీపీ పాలకులు జెండా ఊపలేదా అని ప్రశ్నించారు. సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందుతుందని తెలిపారు. అదే విధంగా ఆదర్శ డిగ్రీ కాలేజీ కొప్పర్తి ఇండస్ట్రీయల్ హబ్‌లో కంపెనీల ప్రారంభం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## చెత్త రహిత పట్టణంగా ధర్మవరం

### సమన్వయంతో పనిచేసి సాధించాలి టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు



ధర్మవరం, (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పలు వార్డులు సందర్శించినప్పుడు ప్రజలు ఎక్కువ భాగం శానిటేషన్ పై పలు ఫిర్యాదులు చేయగా వాటిపై స్పందించిన పరిటాల శ్రీరామ్ గురువారం ఎర్రగుంట సర్కిల్‌లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ విభాగంలో శానిటేషన్ అధికారులు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అధికారులను, వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో శానిటేషన్ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని దానిపై తక్షణమే ప్రతి ఒక్కరు దృష్టిసారించి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచే బాధ్యతను అధికారులు వర్కర్లు తీసుకోవాలని వారికి సూచించారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయడాన్ని పలు వార్డుల్లో ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని భవిష్యత్తులో అధికారులు వర్కర్లు సమన్వయంతో పనిచేసి చెత్తరహిత ధర్మవరంగా ఉంచే విధంగా కృషి చేయాలని పరిటాల శ్రీరామ్ అధికారులకు శానిటేషన్ వర్కర్లకు సూచించారు. ఈ సందర్భంగా పలుసమస్యలను అధికారులు, వర్కర్లు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ జనాభా పెరిగిపోయిందని, 2011 జనాభా లెక్కల ప్రకారం శానిటేషన్ సిబ్బందిని కొనసాగిస్తున్నారని, పట్టణ జనాభా 1.70 లక్షలకు పెరిగిందని జనాభా ప్రాతిపదికన శానిటేషన్ వర్కర్స్‌ను పెంచే విధంగా చొరవ తీసుకోవాలని పరిటాల శ్రీరామ్‌ను శానిటేషన్ వర్కర్లు కోరారు. పలు సచివాలయాల్లో శానిటేషన్ సెక్రటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే శానిటేషన్ సెక్రటరీ పోస్టులు భర్తీ చేయాలని అధికారులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలో చెత్త సేకరణ చేసే మినీ జెసిబి లు పాడైపోయాయని వాటిని కూడా ఆధునీకరించి రిపేరు చేయించి ఇవ్వాలని పరిటాల శ్రీరామ్‌కు అధికారులు, వర్కర్లు విజ్ఞప్తి చేశారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ తక్షణమే మంత్రి సత్య కుమార్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని అంతలోపు ప్రతివార్డులోనూ శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని పరిటాల శ్రీరామ్ అధికారులను వర్కర్లను కోరారు.

## అనంత సభను విజయవంతం చేద్దాం

### టీడీపీ శ్రేణులకు ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

ధర్మవరం, (చైతన్యరథం): ఈనెల 10న అనంతపురం వేదికగా జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి సంబంధించి ఆయన పార్టీ ముఖ్య నాయకులతో ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కీలకంగా ఉన్న సూపర్ సిక్స్ ను ఏడాది కాలంలో విజయవంతంగా అమలు చేసిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు నేరుగా మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ వంటివి అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఆనందాన్ని మన జిల్లాలోనే పంచుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్టు శ్రీరామ్ తెలిపారు.



## సొంతింటి కలను కకావికలం చేసిన వైసీపీ ప్రభుత్వం

### టీడీపీ సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి రాష్ట్రంలో తొలిసారిగా పక్కా గృహ నిర్మాణ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి అనాన్నరు. ఒక్కో యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోందన్నారు. 2018లోనే చంద్రబాబు నాయుడు ఆ మొత్తాన్ని దళితులు, గిరిజనులకు రూ.2.30 లక్షలకు పెంచారన్నారు. 2019లో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అదనపు మొత్తాన్ని రద్దు చేసి కేవలం కేంద్ర నిధులు రూ.1.80 లక్షలకే పథకాన్ని పరిమితం చేశారన్నారు. ఇళ్ల నిర్మాణంలో మూడు విధానాలను తెరపైకి తెచ్చారున్నారు. సొంతంగా లబ్ధిదారులు కట్టుకోవడం ఒకటి, మెటీరియల్ ప్రభుత్వం సరఫరా చేస్తే లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడం రెండో విధానమన్నారు. మూడో విధానమైన ఆప్షన్ 3లో ఇళు కట్టుకోలేని వారిలో 90 శాతం మంది గిరిజనులు, దళితులేనన్నారు. ఆప్షన్ -3 లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,47,254 ఇళ్లను రూ.6250 కోట్లతో కాంట్రాక్టర్ల చేత కట్టించాలని వైసీపీ ప్రభుత్వం అప్పట్లో నిర్ణయించిందన్నారు. నిబంధనల ప్రకారం రూ.5 లక్షలకు పైబడిన కాంట్రాక్టుకు టెండర్ పిలవాలి, అగ్రిమెంట్ రాసుకోవాలని వివరించారు. ఈఎండీ మార్గదర్శకాలు పాటించాలి కానీ ఇవేమీ లేకుండా గంపగుత్తగా 3 లక్షల 47 వేల 254 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వైసీపీ బినామీలైన 1042 మంది కాంట్రాక్టర్లకు దారాదత్తం చేశారన్నారు. బోయిళ్ల జనార్ధన్ రెడ్డికి చెందిన జేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కు అగ్రిమెంట్ లేకుండా రూ.1318 కోట్ల విలువైన 73255 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వివిధ జిల్లాల్లో అప్పగించారన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు చెందిన రాక్రీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ కంపెనీకి రూ.907 కోట్ల విలువైన 50,309 ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఇచ్చారన్నారు. ఈ రెండు సంస్థలు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోయినా ఇప్పటికే రూ.1200 కోట్లకు పైగా చెల్లించేశారన్నారు. జనార్ధన్ రెడ్డి కంపెనీలకు ఇప్పటి వరకు రూ.951 కోట్లకు పైగా చెల్లించేశారన్నారు. నగదు రూపంలో రూ.666 కోట్లు, సిమెంట్ కు రూ.110 కోట్లు, స్టీలుకు రూ.152 కోట్లు, ఇసుకకు రూ.3.60 కోట్లు చెల్లించేశారు50390 ఇళ్లకు గాను 2011 ఇళ్లను అసంపూర్తిగా కడితే వాటిని పూర్తయినట్టుగా చూపి ఇప్పటి వరకు రూ.338.62 కోట్లకు పైగా చెల్లించేశారు బిల్లులు తీసుకుంటున్నా ఇళ్లు కట్టలేదని రాక్రీట్ కంపెనీని అధికారులు ప్రశ్నిస్తే తమకు, హౌసింగ్ శాఖకు సంబంధం లేదని, తమ మధ్య ఎలాంటి అగ్రిమెంటు లేదని కోర్టును ఆశ్రయించారంటే అర్థం చేసుకోవచ్చున్నారు.

## నాడు తెల్లోళ్ల జైలు.. నేడు భారత విజ్ఞాన విశ్వవీచిక

**బెళగావిలో స్వాతంత్ర వీరులను బంధించిన జైలుబడి కథనం**



ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధులను నిర్బంధించిన గదులవి. ఇప్పుడు విద్యా సౌరభాలను వెదజల్లుతున్నాయి. స్వేచ్ఛా కాంక్షల అణచివేతకు వినియోగించిన కారాగారమే.. నేడు విజ్ఞాన ప్రపంచపు ద్వారాలు తెరుస్తోంది. అదే కర్ణాటక రాష్ట్రం, బెళగావిలోని 'కన్నడ హయ్యర్ ప్రైమరీ స్కూలు. తెల్లవాళ్ల పాలనలో కట్టిన జైలు భవనంలో దీన్ని నిర్వహిస్తున్నారు. స్థానికులు దీన్ని ఇప్పటికీ జైలు బడిగా పిలుస్తుంటారు.. 1923లో బ్రిటిష్ హయాంలో బెళగావిలోని వడ్గావ్‌లో ఓ జైలు నిర్మించారు. అర ఎకరం విస్తీర్ణంలో 12 గదులతో దీన్ని కట్టారు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో పోరాట వీరులను ఇక్కడ నిర్బంధించేవారు. స్వాతంత్ర్యానంతరం దీన్ని 1950లో విద్యాశాఖకు అప్పగించారు. ఇక్కడి జైలు కార్యకలాపాలను మరోచోటికి తరలించారు. ఎత్తైన ప్రహరీ, మందమైన గోడలు, ఇనుప కిటీకీల వంటి నిర్మాణాన్ని అలాగే ఉంచి.. దీన్ని పాఠశాలగా మార్చారు. కన్నడ మీడియం ప్రాథమిక పాఠశాలగా మొదలైన దీని ప్రస్థానం.. నేడు హైస్కూల్, ప్రీ-యూనివర్సిటీ స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం నాలుగు ఎకరాల్లో విస్తరించి ఉంది. ప్రాథమిక తరగతులు పాత జైలు భవనంలోనే కొనసాగుతుండగా.. హైస్కూల్, కళాశాలకు కొత్త భవనాలు నిర్మించారు. దాదాపు 1,800 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. వందేళ్లు పైబడినా ఇప్పటికీ గదులు చెక్కుచెదరకుండా ఉండటం గమనార్హం.

## మళ్లీ మెరిసిన మద్రాస్ ఐఐటీ

**ఓవరాల్ కేటగిరీలో వరుసగా ఏడో ర్యాంకుతో అగ్రస్థానం**




నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ 2025ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ విడుదల చేశారు. మద్రాస్ ఐఐటీ ఈ ఏడాది కూడా పలు ర్యాంకులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. 'ఓవరాల్ కేటగిరీలో వరుసగా ఏడోసారి టాప్ ర్యాంక్ దక్కగా.. ఇంజినీరింగ్ విభాగంలో వరుసగా 10వ ఏడాది తొలి స్థానం సంపాదించుకున్నట్లు విద్యాసంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆవిష్కరణల విభాగంలో గతేడాది రెండో స్థానం రాగా.. ఇప్పుడు నంబర్ వన్ స్థానానికి ఎగబాకింది. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల కేటగిరీలోనూ ఐఐటీ మద్రాస్ పైచేయి సాధించింది. నిరంతరం టాపర్‌గా నిలవడం సమష్టి. సమన్వయ, బృంద కృషికి దక్కిన ఫలితం. ఇంతటి అద్భుతమైన బృందం మాకు ఉండటం భగవంతుడి దయ. మేమంతా వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనకు కృషి చేస్తాం' అని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ వీ కామకోటి తెలిపారు.

***ఓవరాల్ కేటగిరీలో టాప్ విద్యాసంస్థలు***

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాన్పూర్
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్
ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కీ
ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఢిల్లీ
జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ
బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి

***టాప్ 10 విశ్వవిద్యాలయాలు***

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ
మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మణిపాల్
జామియా మిలియా ఇస్లామియా, న్యూఢిల్లీ
ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ
బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి
బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, పిలానీ
అమృత విశ్వ విద్యాపీఠం, కోయంబత్తూర్
జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం, కోల్కతా
అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం, అలీగఢ్

***టాప్ 5 కళాశాలలు***

హిందూ కళాశాల, ఢిల్లీ
మిరాండా హౌస్,ఢిల్లీ
హన్స్ రాజ్ కళాశాల, ఢిల్లీ
కిరోడి మాల్ కళాశాల, ఢిల్లీ
సెయింట్ స్టీఫెన్స్ కళాశాల, ఢిల్లీ

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరాటం

**భారత్, సింగపూర్ ముక్తకంఠం**



ఉగ్రవాదంపై సింగపూర్‌తో కలిసి భారత్ పోరాడుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గురువారం ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్ న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సందర్భంగా ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించేందుకు అవసరమైన రోడ్ మ్యాప్ విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న భౌగోళిక రాజకీయ ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన విషయాన్ని లారెన్స్ వాంగ్ నొక్కి చెప్పారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదంపై ఇరు దేశాలకు సమష్టిగా టెర్రరిజంపై పోరాడటం మానవత్వాన్ని నమ్మే ప్రతిదేశం విధి అని రెండు దేశాలు బలంగా విశ్వసిస్తున్నాయని చెప్పారు. సమష్టిగా విశ్వసించే విలువలే పునాదిగా ఇరుదేశాల సంబంధాలు ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు. ఇదే పరస్పర ప్రయోజనాలను, శాంతి, సుసంపన్నతకు అవసరమైన సమష్టి దార్శనికత అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా భారత్-సింగపూర్ మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. డిజిటల్ అసెట్ ఇన్నోవేషన్స్‌పై భారత ఆర్బీఐ, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ మధ్య అగ్రిమెంట్ జరిగింది.

# న్యూఢిల్లీని దూరం చేసుకుంటే విపరీత పరిణామాలు

***- ట్రంప్‌కు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ హెచ్చరిక***



ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికా అధ్యక్షుడు న్యూఢిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా, భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో, పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం అని గుర్తుంచుకోవాలన్నారు. న్యూఢిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుందని వెల్లడించారు. ఏ దేశమైనా జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుందన్నారు. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక, లేదా ఆయుధ కొనుగోళ్ల విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయి అని థరూర్ అభిప్రాయపడ్డారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్ మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లను పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# చెట్లు నరికేయడం వల్లే ప్రకృతి విలయం

**ఉత్తరాది విపత్తులపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు - ఆరా తీసి నివేదికలివ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం**



భారీ వర్షాలతో ఉత్తరభారతం అతలాకుతలం అవుతోంది. మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలతో ప్రాణ, ఆస్తినష్టాలు సంభవిస్తున్నాయి. ఈ విపత్తులపై దృష్టిసారించిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అక్రమంగా చెట్లను నరికివేస్తుండటం వల్లే పంజాబ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ప్రకృతి విలయం సృష్టిస్తోందని వ్యాఖ్యానించింది. "ఉత్తర భారతంలోని పలు రాష్ట్రాల్లో సంభవిస్తున్న ప్రకృతి విపత్తులను మనం చూస్తున్నాం. కొండ ప్రాంతాల్లో అక్రమంగా చెట్లు నరుకుతున్నట్లు మీడియాలో వస్తోన్న కథనాలతో ప్రాథమికంగా స్పష్టమైన ఆధారాలున్నాయి, వరద నీటిలో భారీ స్థాయిలో దుంగలు తేలియాడుతున్నట్లు ఆ వార్తల్లో గమనించాం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. వరుస విపత్తులతో కొండ ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యం క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని విచారించిన సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ ఇది తీవ్రమైన అంశమని పేర్కొంది. దీనిపై కేంద్రం, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. అలాగే సంబంధిత అధికారులను సంప్రదించి ఆ స్థాయిలో దుంగలు నీటిలో తేలియడానికి గల కారణాలను తెలుసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. తిరిగి రెండు వారాల తర్వాత ఈ అంశంపై విచారణ జరగనుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఉత్తరాఖండ్లో పలుమార్లు క్లౌడ్ బరస్ట్ సంభవించింది. ఈ విపత్తులో భారీసంఖ్యలో ప్రాణనష్టం చోటుచేసుకుంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లలో కొండచరియలు విరిగిపడుతుండగా, పంజాబ్‌లోనూ వరదలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఢిల్లీకి వరద ముప్పు క్రమంగా పెరుగుతోంది. నిరాశ్రయుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాలే వరద నీటిలో చిక్కుకుపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా యమునా నది ఉప్పొంగుతోంది.

# ఒకటి మించిన ఓటరు కార్డు నేరం: ఈసీ



దిల్లీ: ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది.

"రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలి" అని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్లైన్లోనూ వెసులుబాటు ఉందన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారులు తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# ట్రంప్ తీరును తూర్పారబట్టిన పుతిన్

- భారత్, చైనాలపై సుంకాలతో రెచ్చిపోవడం సరికాదు
- ఆ దేశాల సార్వభౌమాధికారంపైనే దాడులుగా అభివర్ణన
- వలస రాజ్యాల యుగం ముగిసిందని ఘాటుగా వ్యాఖ్యలు
- భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని హితవు

బీజింగ్: భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. ఇరు దేశాల పై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారీఫ్స్‌ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని వ్యాఖ్యానించారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవుపలికా



రు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ చివరికి అన్ని విషయాలూ కొలిక్కి వస్తాయని పేర్కొన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఓ సాకుగా చూపి టారీఫ్‌లతో ట్రంప్ రెచ్చిపోతున్నారని అన్నారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ పుతిని ఎత్తిచూపారు.



# సుంకాల కేసు ముందు విచారించండి

- సుప్రీంలో అమెరికా పిటిషన్
- శాంతిస్థాపనకు విధించామని వెల్లడి

సుంకాల విధింపునకు చట్టపరమైన చిక్కులు ఎదురు కావడంతో అమెరికా ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ సర్కారు విధించిన సుంకాలు చట్టప్రకారం చెల్లుబాటు కావని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. శాంతి స్థాపనకు సుంకాల విధింపు కీలకమని పిటిషన్‌లో పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో శాంతి స్థాపనకు భారత్‌పై సుంకాలు విధించామని అమెరికా ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై సుంకాలు విధించినట్టు చెప్పుకొచ్చింది. ఇది యుద్ధం ముగింపు కోసం తీసుకున్న ముఖ్యమైన చర్య అని



సమర్థించుకుంది. సుంకాల విధింపునకు ముందు అమెరికా పతనావస్థలో ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. అమెరికా విధానాలను ఇతర దేశాలు దుర్వినియోగం చేశాయని అన్నారు. సుంకాల విధిం పు తరువాత ఆయా దేశాలు వేల కోట్ల డాలర్లను అమెరికాకు చెల్లిస్తున్నాయని చెప్పారు. అమెరికా మరింత శక్తిమంతంగా, ఆర్థికంగా గొప్ప స్థితిలోకి వచ్చిందని, అంతర్జాతీయంగా గౌరవం పెరిగిందని చెప్పారు. ట్రంప్ విధించిన సుంకాలను ఇటీవల అమెరికా అప్పీల్స్ కోర్టు తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. సుంకాల కారణంగా ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిందని వ్యాఖ్యానించింది. ఈ సుంకాలు చట్టవ్యతిరేకమని తేల్చి చెప్పింది. సుంకాల ఎత్తివేతకు అక్టోబర్ వరకూ సమయం ఇచ్చింది. ఈ లోపు సుప్రీం కోర్టులో సవాలు చేసుకో వచ్చని కూడా పేర్కొంది. అత్యవసర ఆర్థిక అధికారాల కింద ట్రంప్ ఈ సుంకాలను విధించారు. ఇది చట్టవ్యతిరేకంటూ కింది కోర్టు అంతకుముందు ఇచ్చిన తీర్పును అప్పీల్స్ కోర్టు తన తీర్పులో సమర్థించింది. ఈ తీర్పుపై ట్రంప్ మండిపడ్డారు. ఇది సరికాదని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ తీర్పునకు వ్యతిరేకంగా పోరాడతానని అన్నారు. అప్పీల్స్ కోర్టు తీర్పును అమెరికా సర్వోన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తానని అన్నారు. అంతిమ విజయం అమెరికాదేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుక్కలు ఎక్కువగా ఉన్న దేశం?

వీధి కుక్కల వల్ల జనం ఏ స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారత్‌లో ఈ కేసు చివరకు సుప్రీంకోర్టు వరకు వెళ్లిన విషయం తెలిసిందే. కుక్కలు భారత్‌లోనే ఎక్కువగా ఉంటాయని అంతా అనుకుంటారు. కానీ ప్రపంచంలోనే అత్యధిక కుక్కలు ఉన్న దేశం అమెరికా. ఇక్కడ 7.58 కోట్ల కుక్కలు ఉన్నా యని తెలిసింది. అలాగే రెండో స్థానంలో బ్రెజిల్ నిలి చింది. ఈ దేశంలో వీధి కుక్కలతో కలిపి మొత్తం 3.57 కోట్ల కుక్కలు ఉన్నాయి. ఈ లాటిన్ అమెరికన్ దేశంలో సగం ఇళ్లలో పెంపుడు కుక్కలు కనిపిస్తుంటాయి. అత్యధిక కుక్క లు ఉన్న దేశాల్లో చైనా నాలుగో స్థానంలో ఉంది. చైనాలో 2.74 కోట్ల కుక్కలు ఉన్నాయట. ఇక భారతదేశం విషయానికొస్తే.. ఇక్కడ సుమారు 1.53 కోట్ల వీధి కుక్కలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా రష్యాలో 1.5 కోట్ల కుక్కలు ఉన్నాయని సర్వేలో వెల్లడైంది. ఈ దేశంలో ప్రభుత్వం, ప్రజలు కుక్కలను ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారట. అలాగే ఫిలిప్పీన్‌లో 92 లక్షలు, ఫ్రాన్స్‌లో 74 లక్షలు, రొమేనియా దేశాలు 41 లక్షల కుక్కలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



## తల్లిదండ్రులు కాదు..రాక్షసులు

- అమెరికాలో పిల్లల్ని చెరసాలలో బంధించి ఏం చేశారంటే..

అమెరికాలో ఓ షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. కన్న తల్లిదండ్రులు తమ పిల్లలతో అత్యంత దారుణంగా ప్రవర్తించారు. రాక్షసుల్లా మారి కన్నబిడ్డల్ని చెరసాలలో బంధించి హింసించారు. చివరకు పాపం పండి ఆ తల్లిదండ్రులు జైలు పాలయ్యారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. పెన్సిల్వేనియాకు చెందిన 65 ఏళ్ల జేమ్స్ రసెల్ కాల్, 41 ఏళ్ల కార్లీ కాల్ భార్యాభర్తలు. వీరికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ ఐదుగురి వయసు 5 నుంచి 14 ఏళ్ల మధ్యలోనే ఉంటుంది. జేమ్స్, కార్లీ సైకోలుగా మారిపోయారు. కన్న బిడ్డలను ఇంటి కింద(అండర్ గ్రౌండ్) ఉండే చెరసాల లాంటి గదిలో బంధించారు. ఆ గది చాలా భయంకరంగా ఉంది. అందులో పడుకోవడా నికి బెడ్సు లేవు. మల, మూత్ర విసర్జనకు కూడా ఏర్పాట్లు లేవు. దీంతో గది మొత్తం పిల్లల విసర్జనలతో నిండిపోయి దుర్వాసన వస్తూ ఉంది. దానికి తోడు ఆ గదిలో భారీస్థాయిలో నల్లులు కూడా ఉన్నాయి. పాపం ఆ పిల్లలు ప్రతీరోజూ నరకం చూస్తూ ఉన్నారు. బయటకు పంపమని తల్లిదండ్రులను బతిమాలుకున్నారు. అయినా వారి మనసు కరగలేదు. కేవలం తిండిపెట్టడానికి మాత్రమే గది తలుపు తెరిచే వారు. తర్వాత వెంటనే మూసేసే వారు. ఆ ఐదుగురు పిల్లలు తప్పించుకోవడానికి ఎలాంటి మార్గం లేకుండా పోయింది. నాలుగు గోడల మధ్య నలుగురు అల్లాడిపో సాగారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఇంటి దగ్గరకు వెళ్లారు. అండర్ గ్రౌండ్ గదిలోని పిల్లల్ని బయటకు తీసుకువచ్చారు. వారిని ప్రొటెక్టివ్ కస్టడీలో ఉంచారు. తల్లిదండ్రులను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# లగ్జరీ నౌక జలసమాధి..టైటానిక్ సీన్ రిపీట్

- ప్రారంభించిన కొద్దిసేపటికే
- తుర్కియేలో ఘటన
- దూకి ప్రాణాలు రక్షించుకున్న యజమాని



టైటానిక్ లగ్జరీ నౌక ఎలా సముద్రంలో మునిగిందో దాదాపు అందరికీ తెలుసు. ఇలాంటి ఘటన తాజాగా పునరావృతం అయింది. కోట్ల రూపాయలు ఖరీదు చేసే ఓ లగర్జీ నౌక సముద్రంలోకి ప్రవేశించిన కొద్దిసేపటికే జలసమాధి అయిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. చిట్టచివరిగా నీటిలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్న నౌక యజమాని వైనం అనేక మందిని కదిలిస్తోంది. ఉత్తర తుర్కియేలోని జోంగుల్డాక్ తీరంలో ఈ ఘటన జరిగింది. మెడ్ యుల్మాజ్ షిప్ యార్డ్‌లో ఈ నౌకను నిర్మించారు. దీని ఖరీదు ఏకంగా 1 మిలియన్ డాలర్లు. మన కరెన్సీలో చెప్పు కోవాలంటే అక్షరాలా రూ.8.74 కోట్లు.



ముందుగా నిర్ణయించిన ప్రకారం మంగళవారం ఈ లగ్జరీ నౌక తొలి ప్రయాణం మొదలెట్టింది. అయితే సముద్రంలోకి దిగిన కొన్ని నిమిషాలకే ఎవ్వరూ ఊహించని విధంగా మునిగిపోయింది. నావలో ఉన్న కొద్ది మంది ప్రయాణికులు, సిబ్బంది నీటిలోకి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. తొలి జర్నీ మొదలైన కొన్ని నిమిషాలకే నౌక జలసమాధి కావడాన్ని దాని కెప్టెన్, యజమాని తట్టుకో లేకపోయాడు. అందరి కంటే చివరగా విషణ్ణ వదనంతో నీటిలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ దృశ్యం జనాల్ని విపరీతంగా కదిలిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇక ఈ ఘటనలో అందరూ సురక్షితంగా బయటపడ్డారని నిర్వాహకులు తెలిపారు. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు త్వరలోనే విచారణ ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ఉదంతంపై జనాలు నెట్టింట ఓ రేంజ్‌లో కామెంట్స్ పెట్టారు. కొందరు నౌక డిజైన్‌పై అనుమా నాలు వ్యక్తం చేశారు.

అలాంటి లగ్జరీ నౌక కేవలం మిలియన్ డాలర్లకు రూపొందించారంటే ఏదో తేడా కొడుతోందని కొందరు అన్నారు. నౌక అడుగు భాగం చాలా చిన్నగా ఉందని, ఇదే ప్రమాదానికి కారణమైన ఉండొొచ్చని అన్నా రు. మరికొందరు మాత్రం సెటైర్లు పేల్చారు. జెన్ జీ తరం యువత దీన్ని నిర్మించి ఉండొొచ్చని సరదా వ్యాఖ్యలు చేశారు. ఇలా రకరకాల కామెంట్స్ మధ్య ఈ ఉదంతం ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

# సెంచరీతో రాణించిన రుతురాజ్



దులీప్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 184 పరుగులు చేసిన టీమిండియా ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్.. వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు జాతీయ సెలక్టర్లకు సవాలు విసిరాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ 2లో వెస్ట్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రుతురాజ్.. తొలిరోజు గురువారం అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు.

శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి స్టార్ ప్లేయర్లు విఫలమైన చోట రుతురాజ్ సత్తాచాటాడు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడిన తమ జట్టును రుతురాజ్ తన ఒంటరి పోరాటంతో ఆదుకున్నాడు. 184 పరుగులు చేసి చివరికి సారాంశ్ జైన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఈ క్రమంలో తనుష్ కొటియాన్‌తో కలిసి ఆరో వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. తొలిరోజు ఆట ముగిసే సరికి వెస్ట్ జోన్ 87 ఓవర్లకు 363/6 తో నిలిచింది. తనుష్ కొటియాన్ 65 (121), శార్దూల్ ఠాకూర్ 24 (50) క్రీజులో ఉన్నారు.

వెస్ట్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న టీమిండియా ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్.. ఈ మ్యాచ్‌లో నిరాశపరిచారు. హర్విక్ దేశాయ్ తో కలిసి ఓపెనర్‌గా వచ్చిన యశస్వి జైస్వాల్ దారుణంగా విఫలమయ్యాడు. మూడు బంతులు ఎదుర్కొని ఒక ఫోర్ కొట్టి.. ఖలీల్ అహ్మద్ బౌలింగ్లో బౌల్డ్ అయ్యాడు. ఇక హర్విక్ ఒక్క పరుగు చేసి దీపక్ చహర్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఆర్య దేశాయ్ 39 పరుగులతో రాణించగా.. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసిన శ్రేయస్ అయ్యర్ మాత్రం నిరాశపరిచాడు. 28 బంతులు ఎదుర్కొన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్ నాలుగు ఫోర్ల సాయంతో 25 పరుగులు సాధించాడు. షమ్స్ ములానీ 18 పరుగులు చేసి నిష్క్రమించాడు.

# ఆసియాకప్ టీ20 టోర్నీ ప్రైజ్ మనీ పెంపు

ఆసియాలోనే అతి పెద్ద క్రికెట్ పండగకు సమయం ఆసన్నమవుతోంది. ఆసియా కప్-2025 టీ20 టోర్నీ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ప్రతీ గ్రూపు నుంచి టాప్-2లో నిలిచిన జట్లు సూపర్ ఫోర్ స్టేజికి చేరుకుంటాయి. ఈ టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఆసియాకప్-2023ను భారత్ సొంత చేసుకుంది. కానీ అది వన్డే ఎడిషన్ కావడం గమనార్హం. చివరగా 2022లో జరిగిన ఆసియాకప్ టీ20 టోర్నీ కప్‌ను శ్రీలంక సొంతం చేసుకుంది.

అయితే గతంలో కంటే ఈసారి ప్రైజ్ మనీని పెంచుతూ ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆసియాకప్-2022 (టీ20 ఫార్మాట్) ఛాంపియన్‌గా నిలిచిన శ్రీలంకకు దాదాపు 200,000 డాలర్ల( సుమారు రూ.1.6 కోట్లు) ప్రైజ్‌మనీ లభించింది. అయితే ప్రస్తుత సమాచారం ప్రకారం.. ఈ ఏడాది ఆసియా విజేతగా నిలిచే జట్టుకు 300,000 డాలర్ల (దాదాపు రూ.2.6 కోట్లు) నగదు బహుమతి ఏసీసీ అందజేయనున్నట్లు తెలుస్తోంది.




గత ఎడిషన్తో పోలిస్తే ఇది 50 శాతం అధికం కావడం గమనార్హం. అదేవిధంగా రన్నరప్ గా నిలిచే జట్టు 150,000 డాలర్లు (సుమారు రూ. 1.3 కోట్లు) ప్రైజ్ మనీ అందనుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు వరుసగా రూ.80, 60 లక్షలు దక్కించుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రైజ్ మనీపై ఏసీసీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. కాగా ఈ ఈవెంట్లో భారత తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది.

ఈ మెగా టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి. గ్రూప్-'ఏ'లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ ఉండగా, గ్రూప్ 'బీ'లో శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ జట్లు ఉన్నాయి.

# యూఎస్ ఓపెన్‌లో మెరిసిన ధోనీ

టీమిండియా దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మెరిశాడు. న్యూయార్క్ లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో బుధవారం జరిగిన యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ పోరులో నోవాక్ జకోవిచ్.. టేలర్ ఫ్రిట్ మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను ఎంఎస్ ధోనీ ప్రేక్షకుల మధ్య కూర్చుని వీక్షించాడు. అతడితో పాటు వ్యాపారవేత్త హితేష్ సంఘ్వి కూడా ఉన్నాడు. ఈ చిత్రాన్ని అతడు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ చిత్రంలో ధోనీ ఖరీదైన క్యాజువల్ షర్ట్ జాకెట్ తో కనిపించాడు. దీని ధర రూ.1,87,856 అని తెలుస్తోంది. ఈ జాకెట్ ఇటలీలో తయారైంది. దీనికి నాలుగు ఫ్రంట్ ఫ్లాప్ పాకెట్లున్నాయి. అలాగే ఇది ఐస్-బ్లూ రంగులో ఉంది. ధోనీ ఈ తాజా చిత్రాన్ని చూసిన ఫ్యాన్స్.. సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతూ.. తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.



ఎంఎస్ ధోనీ గతంలో సారథిగా టీమ్ ఇండియాకు టీ20, వన్డే ప్రపంచ కప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను అయిదుసార్లు ఛాంపియన్ గానూ నిలిపాడు. ఇప్పటికీ తన మాయాజాలంతో అభిమానులను ఆకట్టుకుంటు న్నాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఈ క్రమంలో ధోనీకి భారత క్రికెట్ బోర్డు స్పెషల్‌గా ఆఫర్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. టీమిండియా మెంటార్‌గా ధోనీని నియమించుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై అధికారికంగా ఇప్పటి వరకు ఎలాంటి సమాచారమూ వెలువడలేదు.

# టీ20లో ఒక్క సిక్సూ లేకుండానే 81 పరుగులు..



టీ 20 మ్యాచ్ అంటేనే సిక్సర్ల మోత మోగుతుంది. అయితే జింబాబ్వే ఆటగాడు ఒక్క సిక్సు కొట్టకుండానే 81 పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. శ్రీలంకతో బుధవారం జరిగిన టీ20 మ్యాచ్‌లో జింబాబ్వే ఓపెనర్ 57 బంతుల్లో 81 పరుగులు చేశాడు. ఇందులో ఒక్క సిక్సు కూడా లేకపోవడం విశేషం. దీంతో పూర్తిస్థాయి సభ్యదేశాలు ఆడే అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ల్లో ఒక్క సిక్సర్ కూడా లేకుండానే 81 పరుగులు చేసిన ఆటగాడుగా బెన్నెట్ వరల్డ్ రికార్డ్ సృష్టించాడు. అంతకు ముందు ఈ రికార్డు బాబర్ అజాం (పాకిస్థాన్), ఫాఫ్ డుప్లెసిస్ (సౌతాఫ్రికా) పేరిట ఉండేది.

ఈ మ్యాచ్‌లో బెన్నెట్ ఒంటరి పోరాటం చేశాడు. జట్టులో మిగతా ఏ బ్యాటర్ ఓ మోస్తరు స్కోరైనా చేయలేకపోగా.. బెన్నెట్ ఒక్కడే దాదాపు సెంచరీ (81) చేసినంత పని చేశాడు. బెన్నెట్ రికార్డు ఇన్నింగ్స్ కారణంగా తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే గౌరవ ప్రదమైన స్కోర్ (175/7) చేసింది. అనంతరం బౌలర్లు మ్యాచ్ మొత్తం కట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా ఒక్క ఓవర్ జింబాబ్వే కొంపముంచింది. మపోసా వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లో కమిందు మెండిస్ 26 పరుగులు రాబట్టి శ్రీలంకను గెలిపించాడు. అంతకుముందు ఓపెనర్లు పథుమ్ నిస్సంక (55), కుసాల్ మెండిస్ (38) ఆడిన ఇన్నింగ్సులు కూడా లంక గెలుపుకు దోహదపడ్డాయి.

ఈ గెలుపుతో 3 మ్యాచ్‌ల సిరీస్లో పర్యాటక శ్రీలంక 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టీ20 సెప్టెంబర్ 6న జరుగనుంది. దీనికి ముందు జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ను శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది.

# ఐపీఎల్ టిక్కెట్ రేట్లు ఇక ప్రియం

జీఎస్టీ స్లాబుల్లో కేంద్రం తీసుకొచ్చిన మార్పుల ప్రభావం ఐపీఎల్ టిక్కెట్లపై పడనుంది. జీఎస్టీలో ఇప్పటి వరకు ఉన్న నాలుగు స్లాబులను కేంద్రం రెండుకు కుదించింది. ఇప్పటివరకు ఉన్న 12 శాతం, 28 శాతం స్లాబులు ఇకపై ఉండవు. కేవలం 5, 18 శాతం స్లాబులే ఉంటాయి. లగ్జరీకి చెందినవన్నీ 40 శాతం స్లాబులోకి చేర్చేందుకు కేంద్ర& ప్రతిపాదించింది. ఈ కోవలోకి వచ్చే రేస్ క్లబ్బులు, లీజింగ్ / రెంటల్ సేవలు, క్యాసినోలు, జూదం, గుర్రపు పందేలు, లాటరీ, ఆన్‌లైన్ మనీ గేమింగ్‌లపై 40 శాతం జీఎస్టీ పడుతుంది. అయితే ఈ జాబితాలోకి ప్రీమియం క్రికెట్ సహా ఇతర స్పోర్టివ్ ఈవెంట్ల టికెట్ ధరలు కూడా చేరాయి. దీంతో ఐపీఎల్ వంటి టోర్నీల టిక్కెట్ల రేట్లు భారీగా పెరగనున్నాయి. ఇప్పటివరకు ఇవన్నీ 28 శాతం పన్ను పరిధిలో ఉండేవి. ఇకపై అదనంగా మరో 12 శాతం చెల్లించాల్సిన పరిస్థితి. దీంతో ఐపీఎల్ అభిమానులపై భారం పడే అవకాశం ఉంది. ఇంతకుముందు ఐపీఎల్ మ్యాచ్ టికెట్ ధర రూ.1000 ఉంటే.. దాని మీద 28 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వచ్చేది. అంటే టికెట్‌కు మొత్తం రూ.1,280 చెల్లించాలి. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం ఆ మొత్తం పెరగనుంది. ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న కొత్త జీఎస్టీ స్లాబుల ప్రకారం.. 40 శాతం పన్ను చెల్లించాలి. అంటే రూ.1000తోపాటు రూ.400 మొత్తం రూ. 1400 చెల్లించాలి. అంటే గతంతో పోలిస్తే రూ.120 వరకూ పెరగనుంది. టికెట్ల ధరలు మారుతూ ఉంటే.. ఆ భారంలోనూ హెచ్చుతగ్గులు ఉంటాయి.

కాగా కొత్త జీఎస్టీ విధానంలో కమర్షియల్ టోర్నమెంట్ విషయంలో అదనంగా పన్నులు విధించిన కేంద్రం.. క్షేత్రస్థాయి క్రీడలకు ఊతమిచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ లేదా ఇతర ప్రీమియం లీగులకు మాత్రమే 40 శాతం పెంపుదల ఉంది. మిగతా స్థాయిలో ఎప్పటిలానే 18 శాతం పన్నును కొనసాగించనుంది.

# భారీగా తగ్గిన టీమిండియా జెర్సీ ధర




టీమ్‌ఇండియా జెర్సీ ధర భారీగా పడిపోయింది. స్పాన్సరర్‌గా డ్రీమ్ 11 తప్పుకున్న కొద్ది రోజులకే జెర్సీ ధర దాదాపు 80 శాతం మేర తగ్గింది. ఇండియా టీ20 ఇంటర్నేషనల్ జెర్సీ ధర ప్రస్తుతం అడిడాస్ వెబ్‌సైట్‌లో 1199 రూపాయలకు అందుబాటులో ఉంది. నిజానికి దీని అసలు ధర 5999. అలాగే ఇండియన్ వుమెన్స్ క్రికెట్ టీమ్ టెస్ట్ జెర్సీ కూడా 1199 రూపాయలకే అందుబాటులో ఉంది. ఇలా అకస్మాత్తుగా జెర్సీ ధరలు తగ్గించడానికి గల కారణాన్ని మాత్రం అడిడాస్ అధికారికంగా వెల్లడించలేదు. ఈసారి టీమ్ ఇండియా జెర్సీ స్పాన్సరర్ లేకుండానే ఆసియా కప్ లో తలపడనుంది. నూతన స్పాన్సరర్‌ను వెతికే ప్రక్రియను బీసీసీఐ గత మంగళవారం అధికారికంగా ప్రకటించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్ల సమర్పణకు ఆఖరు తేదీని సెప్టెంబర్ 16గా నిర్ణయించింది.



# మిరాయ్.. నాకు స్పెషల్

తెలుగు సినిమాను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అగ్ర దర్శకుడు రాజమౌళి సహా పలువురు హీరోలు ఎంతో శ్రమించారని.. వాళ్లు వేసిన బాటలో ఇప్పుడు తాము సులభంగా నడుస్తున్నామని యువ కథానాయకుడు తేజ సజ్జా అన్నారు. ఆయన కీలక పాత్రలో కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మిరాయ్'. మంచు మనోజ్, శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ సెప్టెంబరు 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హిందీలో ఈ మూవీని కరణ్ జోహార్ విడుదల చేస్తున్నారు. గురువారం ముంబయిలో జరిగిన విలేకరుల సమావేశంలో తేజ సజ్జా మాట్లాడారు. "తెలుగు సినిమాను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి రాజమౌళి, ప్రభాస్, తారక్, చరణ్ ఎంతో శ్రమించి ఒక దారి వేశారు. అందుకు వాళ్లు విలువైన సమయాన్ని, ఆరోగ్యాలను త్యాగం చేశారు. ఇప్పుడు మేమంతా వాళ్లు వేసిన బాటలో సులభంగా సినిమాను జాతీయస్థాయికి తీసుకెళ్లగలుగుతున్నాం. దీన్ని కొనసాగిస్తూ రాజమౌళి తర్వాతి చిత్రం, రిషబ్‌శెట్టి 'కాంతార2', ప్రభాస్ 'కల్కి2' సహా పలు చిత్రాలు అత్యున్నత ప్రమాణాలతో రూపొంది అంతర్జాతీయ సినిమాల మాదిరిగా ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదలవుతాయి అన్నాడు తేజ సజ్జ. "ఈ సినిమా నాకెంతో స్పెషల్ అన్నది అందరూ చెప్పేదే అయినా.. చెప్పక తప్పదు. 'మిరాయ్' కార్తిక్ ఘట్టమనేని విజన్‌నుంచి వచ్చింది. టాలెంట్ ఉన్న దర్శకుడు. కొన్ని పరిమితులు, ఇబ్బందులున్నా మా కలలు మాత్రం చిన్నవి కావు. ఇండియా బిగ్గెస్ట్ మూవీగా తీర్చిదిద్దడానికి ఎంతో కష్టపడ్డాం. నిర్మాత విశ్వప్రసాద్ మమ్మల్ని ఎంతో నమ్మారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాదు, ఎమోషనల్‌గానూ సహకరించారు. ఈ మూవీని హిందీలో తీసుకొస్తున్న కరణ్‌కి ధన్యవాదాలు. హిందీ ప్రేక్షకులు మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుతున్నా. మీరు మెచ్చే మరిన్ని చిత్రాలు తీసుకొస్తాం" అన్నాడు తేజ సజ్జ.

# టీజర్‌లో.. ఆల్కహాల్!



అల్లరి నరేష్, రుహాణి శర్మ, నిహారిక ఎన్ఎమ్‌ల కాంబోలో దర్శకుడు మెహర్ తేజ తెరకెక్కించిన ఆసక్తికర కథే 'ఆల్కహాల్'. మేకర్స్ నేడు టీజర్‌ని వదిలారు. టీజర్ ఇంట్రెస్టింగ్‌గా అనిపించడమే కాదు, మంచి థ్రిల్ ట్రీట్‌ని ప్రామిస్ చేసేలానే ఉంది.

అసలు ఆల్కహాల్ ముట్టని మనిషిగా అల్లరి నరేష్ కనిపిస్తుండగా.. తనతో ఎలాగైనా తాగించాలని, తాగాక ఎదురయ్యే ఇబ్బందులు ఎదుర్కొనే మనిషిగా కమెడియన్ సత్య కనిపించాడు. ముఖ్యంగా ఇందులో సెటప్ అంతా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఒక డార్క్ కామెడీతో అల్లరి నరేష్ నటన, సీక్వెన్స్‌లు ఇందులో ఉండేలా ఉన్నాయి. అంతే కాకుండా తన ఫ్రెండ్స్‌గా పరిచయం చేసినవాళ్ళని కొడతావా? అంటే లేదు.. చంపేస్తా అని చెప్పడం మరో ఇంట్రెస్టింగ్ ట్విస్ట్. మొత్తానికి అల్లరి నరేష్‌నుంచి ఒక ఫన్‌తో కూడిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ రానున్నట్టే ఉంది. ఇక సినిమాకి చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూర్చగా.. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన సినిమా వచ్చే జనవరి 1న థియేటర్స్‌కు తీసుకురానున్నట్టు డేట్ కన్ఫర్మ్ చేశారు.

# థియేటర్స్‌కి అవతార్-2

ప్రపంచ బాక్సాఫీస్‌ని షేక్ చేసిన భారీ చిత్రాల్లో దర్శకుడు జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన విజువల్ ఫీస్ట్ చిత్రాలు "అవతార్" సిరీస్ ప్రత్యేకం. 2022లో వచ్చిన అవతార్ పార్ట్-2 అవతార్ ది వే ఆఫ్ వాటర్ సిరీస్‌లో ఒకింత భిన్నం. ఈ సినిమా ఫ్యాన్స్‌కి గ్రాండ్ ట్రీట్ ఇవ్వడమే కాకుండా..2 బిలియన్ డాలర్స్‌కి పైగా వసూళ్లు అందుకుంది. ఎట్టకేలకి ఈ సినిమాకి సీక్వెల్‌గా మూడో భాగం ఈ ఏడాది డిసెంబర్‌లో రాబోతుండగా.. దీనికి ముందు మేకర్స్ మరోసారి అవతార్ -2 ట్రీట్ ఇవ్వబోతున్నట్టు అనౌన్స్ చేశారు. అక్టోబర్ మొదటి వారంలో కేవలంఒక్కవారం ప్రదర్శనకి మాత్రం తీసుకొస్తున్నారు. అక్టోబర్ 3న గ్రాండ్‌గా సినిమా విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అయితే ఇండియాలో కూడా ఉందా లేదా అనేది ఇంకా క్లారిటీలేదు. అవతార్-1కి రీ రిలీజ్‌లో భారీ రికార్డులున్నాయి. మరి అవతార్ -2కి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి. ఇక అవతార్-3 ఈ ఏడాది డిసెంబర్ 19న రిలీజ్‌కి రానుంది.



# ఆ మాట ద్వేషంతో అనలేదు..



జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్ డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. "నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసిందనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతంనుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా.." అంటోంది మేనన్.

# థ్రిల్లర్ గేమ్‌తో శ్రద్ధా శ్రీనాథ్




జెర్సీ'తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి శ్రద్ధాశ్రీనాథ్. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే, వెబ్‌సిరీస్‌లో అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె నటించిన 'ది గేమ్: యు నెవర్ ప్లే అలోన్' సిరీస్ విడుదల తేదీ ఖరారైంది. నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్‌గా రూపొందిన 'ది గేమ్'.. అదే ఓటీటీలో అక్టోబరు 2నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'గేమ్ డెవలపర్ జీవితంలో ఇది క్లిష్టమైన సమయం' అంటూ స్ట్రీమింగ్ వివరాలను సదరు సంస్థ ప్రకటించింది. ఏయే భాషల్లో స్ట్రీమింగ్ అవుతుందో చెప్పలేదు. సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తనకు ఎదురైన సవాళ్లను మహిళా గేమ్ డెవలపర్ ఎలా అధిగమించిందన్న పాయింట్‌తో రూపొందిన సిరీస్ అని పోస్టర్‌ని బట్టి అర్థమవుతోంది. రాజేశ్ ఎం సెల్వ దర్శకత్వం వహించిన సిరీస్‌లో సంతోశ్ ప్రతాప్, చాందిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. "ఇదొక థ్రిల్లర్ వెబ్‌సిరీస్ మాత్రమే కాదు. నేటి సమాజానికి ప్రతిబింబం లాంటిది. మన వివరాలు, రహస్యాలు డిజిటల్ తెరల్లో చిక్కుకున్నాయి. నిజానికి, మోసానికి మధ్య ఉండే సన్నని గీతే ఈ సిరీస్ కథాంశం" అని డైరెక్టర్ తెలిపారు. తాము ఈ ఏడాదిలో రిలీజ్ చేయబోతున్న తొలి తమిళ వెబ్‌సిరీస్ ఇదేనని నెట్‌ఫ్లిక్స్ వైస్ ప్రెసిడెంట్ (ఇండియా) మోనికా షెర్గిల్ పేర్కొన్నారు.

# ఓటీటీకి వచ్చేశాడు కన్నప్ప

టాలీవుడ్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ప్రెస్టీజియస్ మైథలాజికల్ చిత్రం 'కన్నప్ప' భారీ అంచనాల మధ్య విడుదలైంది. దర్శకుడు ముఖేష్‌కుమార్ సింగ్ డైరెక్ట్ చేయగా, భారీ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కించారు. ఇక ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటించడంతో సినిమాపై రిలీజ్‌కు ముందు సాలిడ్ హైప్ క్రియేటైంది. అయితే, సినిమా రిలీజ్ తర్వాత పలు కారణాల వల్ల అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. కలెక్షన్స్ కూడా యావరేజ్‌గా ఉండటంతో సినిమాను ఓటీటీలో చూద్దామని చాలామంది ప్రేక్షకులుభావించారు. కానీ, సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూశారు. ఎట్టకేలకు ఈ సినిమా ఓటీటీ ఆడియన్స్‌ను మెప్పించేందుకు స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో గురువారం నుంచే స్ట్రీమింగ్ అవుతోంది. భారీ క్యాస్టింగ్ ఉన్న సినిమాకు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ ఉంటుందో చూడాలి.



# స్వీటీ.. విశ్వరూపమే!

చాలాకాలం తర్వాత స్వీటీ అనుష్కనుంచి వస్తున్న చిత్రం "ఘాటి". దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో చేసిన మరో చిత్రమిది. ఆల్రెడీ సాలిడ్ బజ్ సంపాదించిన సినిమా. రిలీజ్‌కు దగ్గర పడుతున్న సమయంలో.. ఆ బజ్‌ని మరింత పెంచేలా గ్లింప్స్ వదిలారు.



రెబల్‌స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన గ్లింప్స్ ఫుల్ ఆన్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తుంది. దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో గ్లింప్స్‌ని నింపేయగా అనుష్క తన ఊచకోత చూపించింది. క్రిష్ చెప్పినట్టుగానే అనుష్కవిశ్వరూపమే సినిమాలో కనిపించేలా ఉంది. ఇక ఈ గ్లింప్స్‌కు మ్యూజిక్ మరో ఎసెట్. కనిపించే విజువల్స్‌ని ఎలివేట్ చేసేలా సంగీత దర్శకుడు సాగర్ నాగవెల్లి స్కోర్ ఇవ్వగలిగాడు. ఫైనల్‌గా అనుష్క పేల్చిన మాస్ డైలాగ్ మాస్‌కి బాగా కనెక్టయ్యేదే. "వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరు కోను.." అన్న స్వీటీ డైలాగ్‌తో వచ్చిన కొత్త గ్లింప్స్ మరింత అంచనాలు పెంచేలా ఉంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన సినిమా.. నేడు థియేటర్స్‌కు వస్తోంది.